




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 343 పేజీలు : 8+8 ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి సోమవారం 28 జూలై 2025

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda


# స్పెర్మ్ డొనేషన్ దందా

## క్లినిక్ పై పోలీసుల రెయిడ్

- అహ్మదాబాద్ లో సంతాన సాఫల్య కేంద్రం, హైదరాబాద్ లో వీర్యం సేకరణ
- వీర్య దాతలకు రూ.4 వేలు చెల్లిస్తున్న నిర్వాహకులు
- టెస్ట్ ట్యూబ్ సెంటర్ నిర్వాకంతో రాష్ట్రంలోని స్పెర్మ్ క్లినిక్ లపై దాడులు



**హైదరాబాద్ పెన్ పవర్:**సికింద్రాబాద్ లో సంతానం కోసం వెళ్లిన దంపతులకు వేరొకరి వీర్య కణాలతో చికిత్స చేసిన టెస్ట్ ట్యూబ్ సెంటర్ నిర్వాకం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. డీఎన్ఏ టెస్టుతో సదరు టెస్ట్ ట్యూబ్ సెంటర్ భాగోతం బయటపడగా.. నిర్వాహకులపై బాధిత దంపతులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సెంటర్ నిర్వాహకురాలైన వైద్యురాలిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఉదంతం నేపథ్యంలో హైదరాబాద్ లోని పలు స్పెర్మ్ క్లినిక్ లపై టాస్క్ ఫోర్స్ పోలీసులు, ఉన్నతాధికారులు దాడులు చేశారు. దీంతో నగరంలోని ఓ స్పెర్మ్ క్లినిక్ దందా వెలుగులోకి వచ్చింది. హైదరాబాద్ లోని ఓ స్పెర్మ్ క్లినిక్ పలువురు దాతల నుంచి వీర్యం సేకరిస్తోంది. వీర్య దానం చేసిన ప్రతిసారీ దాతలకు రూ. 4 వేల చొప్పున చెల్లిస్తోంది. ఇలా సేకరించిన వీర్యాన్ని గుజరాత్ లోని అహ్మదాబాద్ లో ఉన్న ఫెర్టిలిటీ సెంటర్ కు పంపిస్తోంది. ఇక్కడ సేకరించిన వీర్యంతో అక్కడ సంతానం లేని దంపతులకు పిల్లలు పుట్టేలా చికిత్స చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. సికింద్రాబాద్ లోని ఇండియన్ స్పెర్మ్ క్లినిక్ ఈ దందా నిర్వహిస్తోంది.

ఈ క్లినిక్ కు ఎలాంటి అనుమతులు లేవని గుర్తించిన అధికారులు.. కేసు నమోదు చేసి నిర్వాహకులతో పాటు ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. తాజా ఘటనల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంతాన సాఫల్య కేంద్రాలు, స్పెర్మ్ క్లినిక్ లలో సోదాలు నిర్వహించేందుకు అధికారులు సిద్ధమైనట్లు తెలుస్తోంది.

# రాజీనామా వెనుక ఎలాంటి కుట్రలేదు



- రాజీనామాపై మరోసారి స్పందించిన రాజాసింగ్
- ఇటీవలే బీజేపీకి గుడ్ బై చెప్పిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్
- అన్నీ ఆలోచించే రాజీనామా చేశానని స్పష్టీకరణ

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాదులోని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఇటీవలే బీజేపీకి రాజీనామా చేయడం తెలిసిందే. బీజేపీ హైకమాండ్ చెబితే, ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేస్తానని వెల్లడించారు. తాజాగా ఆయన తన రాజీనామాపై మరోసారి స్పందించారు. తన రాజీనామా వెనుక ఎలాంటి కుట్ర లేదని స్పష్టం చేశారు. ఎవరి వల్ల పార్టీకి డ్యామేజి జరిగిందో, ఆ విషయాన్ని పార్టీ అధిష్ఠానానికి చెప్పడానికి ప్రయత్నించానని వెల్లడించారు. లక్షల మంది కార్యకర్తలు బీజేపీ కోసం తమ జీవితాలను త్యాగం చేశారని, తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే ఒక యోధుడు కావాలి అని అన్నారు. కేంద్రమంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా తనకు ఫోన్ చేయలేదని, ఆయన ఫోన్ చేసేంతటి పెద్ద వ్యక్తిని కానని రాజాసింగ్ అన్నారు. తాను మళ్లీ బీజేపీలో చేరేందుకు ప్రయత్నిస్తున్నానని, అందుకే కార్యకర్తల బృందాన్ని బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి పంపానని జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని రాజాసింగ్ స్పష్టం చేశారు. తాను అన్ని విధాలుగా ఆలోచించిన తర్వాతే రాజీనామా నిర్ణయం తీసుకున్నానని చెప్పారు.

## చిత్తూరు జిల్లాలో ఏనుగుల దాడిలో రైతు మృతి... పవన్ కల్యాణ్ స్పందన

- ఏనుగుల దాడిలో రైతు మృతి పట్ల పవన్ కల్యాణ్ విచారం
- పరిహారం చెల్లించాలని అధికారులకు సూచన
- తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం

వివరాలు 2లో..



## తమిళనాడు సీఎం స్టాలిన్ నివాసానికి బాంబు బెదిరింపు



- ఉదయం పోలీస్ కంట్రోల్ రూంకు ఫోన్ కాల్
- సీఎం నివాసంలో బాంబు పెట్టామన్న అజ్ఞాత వ్యక్తి
- భారీ ఎత్తున తనిఖీలు చేసిన పోలీసులు, బాంబు డిస్పోజల్ స్క్వాడ్
- ఏమీ లేదని తేల్చడంతో అందరూ ఊపిరి పీల్చుకున్న వైనం
- బెదిరింపు కాల్ పై దర్యాప్తు

వివరాలు 2లో..

# కేటీఆర్ గురించి సీఎం రమేశ్ చెప్పింది నిజమే

- కేటీఆర్, సీఎం రమేశ్ మధ్య మాటల యుద్ధం
- తన వల్లే కేటీఆర్ సిరిసిల్లలో గెలిచాడన్న సీఎం రమేశ
- సీఎం రమేశ్ తో కేటీఆర్ చర్చకు సిద్ధంగా ఉండాలన్న బండి సంజయ్

**హైదరాబాద్ పెన్ పవర్:**బీజేపీ ఎంపీ సీఎం రమేశ్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వివాదంపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రమేశ్ చేసిన వ్యాఖ్యలు నిజమేనని, సిరిసిల్ల టికెట్ రావడానికి సీఎం రమేశ్ కేటీఆర్‌కు ఆర్థికంగా సాయం చేశారని, దాని వల్లే కేటీఆర్ ఎమ్మెల్యే అయ్యారని బండి సంజయ్ అన్నారు. సీఎం రమేశ్ తో చర్చకు సిద్ధంగా ఉండాలని కేటీఆర్‌కు సవాల్ విసిరారు. కరీంనగర్‌లో చర్చకు వేదిక తానే

వివరాలు 2లో..



## తెలంగాణ ఉన్నంత కాలం బీఆర్ఎస్ ఉంటది..

# ఎవరితోనూ కలిసే ప్రసక్తే లేదు



**హైదరాబాద్ పెన్ పవర్:**బీజేపీలో బీఆర్ఎస్ ను విలీనం చేసే ప్రసక్తే లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ ఉన్నంతకాలం బీఆర్ఎస్ ఉంటుందన్నారు. కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ ప్రజల కష్టాలు పోతాయని చెప్పారు. రాష్ట్రంలో ఎరువుల కోసం యుద్ధం చేయాల్సి వస్తోందన్నారు. నల్లబెల్లిలో మహిళా రైతుపై నాన్ బెయిలబుల్ కేసు పెట్టారు.. ప్రభుత్వం నడిపే పద్ధతి ఇదేనా అని ప్రశ్నించారు కేటీఆర్. మీడియాతో మాట్లాడిన కేటీఆర్. . పాలిచ్చే బర్రెను పక్కనబెట్టి తన్నే దున్నపోతును తెచ్చుకున్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ఏమైంది..? కరోనా సంక్షోభంలోనూ అభివృద్ధి,

వివరాలు 2లో..

## పార్టీ విలీనం కోసం సీఎం రమేశ ఇంటికి వెళ్లారో లేదో కేటీఆర్ చెప్పాలి

- కేటీఆర్, సీఎం రమేశ్ మధ్య మాటల యుద్ధం
- స్పందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- కేటీఆర్ కు ప్రశ్నాస్త్రాలు సంధించిన కాంగ్రెస్ నేత



**హైదరాబాద్ పెన్ పవర్:**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ మధ్య మాటల యద్ధం తెలంగాణలో రాజకీయ వేడిని రగిల్చింది. కేటీఆర్, సీఎం రమేశ్ ల పరస్పర ఆరోపణల వ్యవహారంలో బీజేపీ, కాంగ్రెస్ నేతలు కూడా జోక్యం చేసుకుంటున్నారు. తాజాగా, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పందించారు. కేటీఆర్ ఎలాంటి వాడన్నది రాష్ట్ర ప్రజలు గమనించాలని అన్నారు. బీఆర్ఎస్ ను బీజేపీలో విలీనం చేసేందుకు సీఎం రమేశ ఇంటికి వెళ్లారా, లేదా? దీనికి కేటీఆర్ సమాధానం చెప్పాలని ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. "కవితపై ఉన్న కేసులు ఎత్తివేస్తే బీజేపీలో

వివరాలు 2లో..

# రేవంత్ రెడ్డి నుంచి మాటలు కాదు... చేతలు కావాలి

- నాగర్ కర్నూల్ జిల్లా ఉయ్యాలవాడలోని బాలికల వసతి గృహంలో ఫుడ్ పాయిజనింగ్
- అస్వస్థతకు గురైన బాలికలు
- బాలికలను పరామర్శించిన బీఆర్ఎస్ నేత హరీశ్ రావు



**హైదరాబాద్ పెన్ పవర్:**నాగర్ కర్నూల్ జిల్లా ఉయ్యాలవాడలోని బాలిక వసతి గృహంలో ఫుడ్ పాయిజన్ జరగడంపై బీఆర్ఎస్ నేత హరీశ్ రావు స్పందించారు. ఫుడ్ పాయిజన్ కు గురై చికిత్స పొందుతున్న బాలికలను హరీశ్ రావు నేడు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నుంచి మాటలు కాదు... చేతలు కావాలని స్పష్టం చేశారు.

వివరాలు 2లో..

## కాంగోలో మారణహోమం.. చర్చిపై ఉగ్రవాదుల దాడి.. 21 మంది మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:** దేశమేదైతేనేం.. దేవుడి పేరున మారణహోమాలు జరుగుతూనే ఉన్నాయి. మత ద్వేషం.. మత మౌఢ్యంతో సాటి మనుషులను చంపుతూనే ఉన్నారు. ఎవరి మతం వారిదే.. ఎవరి సంస్కృతి వారిదే.. అనుకునే ఇంగిత జ్ఞానం లేక అమాయకులను పొట్టన పెట్టుకుంటూనే ఉన్నారు. ఆదివారం కాంగోలో జరిగిన ఉగ్రదాడిలో 21 మంది చనిపోవడం ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేస్తోంది.కాంగోలో ఉగ్రవాదులు దారుణ మారణ హోమానికి పాల్పడ్డారు. తూర్పు కాంగోలో ఓ చర్చిపై ఇస్లామిట్ స్టేట్ సంస్థ మద్ధతు దారులు దాడి

వివరాలు 2లో..



## బోరబండకు రూ. 12 కోట్లు నిధులు కేటాయిస్తాం..

# అభివృద్ధి చేసుకుందాం



**హైదరాబాద్ పెన్ పవర్:**ఆదివారం ( జులై 27 ) బోరబండ స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు మంత్రి వివేక్ వెంకటస్వామి. ఈ సందర్భంగా కార్యకర్తలతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు మంత్రి వివేక్. కార్యకర్తలంతా కలిసి పనిచేసి పార్టీని స్ట్రాంగ్ చేసుకోవాలని అన్నారు. కార్యకర్తలు ప్రజల సమస్యలను వినాలని... బాబా ఫసియొద్దీన్ బోరబండ సమస్యలపై లిస్ట్ ప్రిపేర్ చేసి తనకు ఇచ్చారని.. ఒక్కొకటిగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు మంత్రి వివేక్. ఈ మేరకు జీహెచ్ఎంసీ కమిషనర్ తో కూడా మాట్లాడానని అన్నారు.బోరబండలో సీసీ రోడ్లు, రోడ్ వైండింగ్ లాంటి సమస్యలను పరిష్కరిస్తానని..

వివరాలు 2లో..

## పెద్దపులి దాడిలో లేగ దూడ మృతి.. మంచిర్యాల జిల్లా ప్రజలు జాగ్రత్త !



**హైదరాబాద్ పెన్ పవర్:**మంచిర్యాల జిల్లాలో పెద్దపులి సంచారం కలకలం రేపింది. ఓ లేగ దూడపై దాడి చేయడంతో దూడ మృతి చెందింది. దీంతో జిల్లా ప్రజల్లో భయాందోళనలు మొదలయ్యాయి. మంచిర్యాల అటవీ

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

## గోక్కుంటే...పీక్కోవాల్సి వస్తుందే.. కేటీఆర్ వ్యూహం బెడిసి కొట్టిందా?

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరిస్థితి మయసభలో దుర్యోధనుడి తరహాలో మారినట్లు కనపడుతుంది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవిత ఏల ఇరుక్కోవలె? ఇరుక్కుంటిమి పో.. తీహార్ జైలుకు ఎందుకు వెళ్లవలె.. వెళ్లితిమి పో.. తాను ఎందుకు ఢిల్లీకి ఎందుకు వెళ్లవలె.. వెళ్లినితిని పో... బెయిల్ పై న్యాయవాదులతో చర్చించకుండా బీజేపీ నేత సీఎం రమేష్ నాయుడును ఎందుకు కలవవలె? కలసినితిని పో...బీఆర్ఎస్ ను బీజేపీలో విలీనం చేస్తానన్న ప్రతిపాదన ఎందుకు తేవలె.. తెచ్చితిని పో... హెచ్.సి.యూ భూములపై రేవంత్ రెడ్డి పై కోపంతో రమేష్ పేరు ఎందుకు ప్రస్తావించవలె... ప్రస్తావించితినిపో... ఫోర్త్ సిటీ కాంట్రాక్టు పనులను ఏల ప్రజల ముందుంచవలె...హతవిధీ... ఇప్పుడు అటు ఇటు తిరిగి బీజేపీతో విలీనం పై రచ్చ ఏల జరగవలె.. అన్నట్లుంది కేటీఆర్ వ్యవహారం.

**బండి సంజయ్ ఎంట్రీతో...**

సీఎం రమేష్ నాయుడు, కేటీఆర్ మధ్య జరుగుతున్న వివాదంలో ఇప్పుడు కేంద్ర మంత్రి బండి సంజయ్ కూడా ఎంట్రీ ఇచ్చారు. ఎక్కడైనా చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. ఇప్పుడు అసలు సమస్య పక్క దారి పట్టి బీజేపీతో బీఆర్ఎస్ విలీనం మాత్రమే హైలెట్ అవుతుంది. వాస్తవానికి హెచ్.సి.యూ భూమి వివాదంలో సీఎం రమేష్ రేవంత్ రెడ్డికి సహకరించారన్నది కేటీఆర్ ఆరోపణ. అదే సమయంలో ఫోర్త్ సిటీలో 1600 కోట్ల రూపాయల పనులను సీఎం రమేష్ కు అప్పగించారన్న సెంటిమెంట్ తో పార్టీకి కొంత హైప్ తేవాలనుకున్నారు. కానీ రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఈ విషయంలో కామ్ గా ఉన్నప్పటికీ ఇది బీజేపీ వర్సెస్ బీఆర్ఎస్ గా మారిపోయినట్లు కనపడుతుంది.

**అసలు విషయం పక్కదారి పట్టి...**

అసలు విషయం పక్క దారి పట్టి బీజేపీలో బీఆర్ఎస్ విలీన ప్రతిపాదన మాత్రమే హైలెట్ గా నిలిచింది. నాడు కవిత అరెస్టయినప్పుడు ఢిల్లీకి వెళ్లిన కేటీఆర్ ఈ ప్రతిపాదన తెచ్చారన్నది సీఎం రమేష్ ఆరోపణ. అదే సమయంలో తాను అంతటి వాడిని కానని, చెల్లెలుతో వచ్చిన విభేధాలు తనపై ఆరోపణలు చేయడానికి కారణమయ్యారని అంటున్నారు.మరొకవైపు కవిత కూడా కేసీఆర్ కు రాసిన బహిరంగ లేఖలో బీజేపీలో బీఆర్ఎస్ విలీనం ప్రస్తావన తేవడాన్ని బీజేపీ నేతలు గుర్తు చేస్తున్నారు. మరొకవైపు కేంద్ర మంత్రి బండి సంజయ్ కూడా చేసిన వ్యాఖ్యలతో బీఆర్ఎస్ విలీనం హైలెట్ అవుతుంది. కేసీఆర్ కేటీఆర్ కు సిరిసిల్ల టిక్కెట్ ఇవ్వలేదని, అయితే కేటీఆర్ వెళ్లి సీఎం రమేష్ ను కలిశారన్నారు. సీఎం రమేష్ చెప్పబట్టే సిరిసిల్ల టిక్కెట్ కేసీఆర్ ఇచ్చాడన్న బండి సంజయ్ సిరిసిల్ల లో నాడు గెలిచేందుకు కేటీఆర్ కు సీఎం రమేష్ ఆర్థిక సాయం చేసిన మాట కూడా వాస్తవమేనని అన్నారు. సీఎం రమేష్ చేసిన వ్యాఖ్యలో నిజముందన్నారు.

**కేటీఆర్ మాత్రం...**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాత్రం ఈ వ్యాఖ్యలను ఖండిస్తున్నారు. సీఎం రమేష్ , సీఎం రేవంత్ ఇద్దరూ కలిసి వస్తే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటిలో జరిగిన పదవి వేల కోట్ల కుంభకోణంపైనా, ఫ్యూచర్ సిటీలో ఇచ్చిన రూ.1660 కోట్ల రోడ్ కాంట్రాక్ట్ స్కాంపై.. రెండింటిపైనా కలిసి చర్చకు తాను సిద్ధమని ప్రకటించారు. 10 వేల కోట్లు దోచుకునేందుకు సహకరించినందుకు సీఎం రమేష్ కు రేవంత్ రెడ్డికి ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్ గా1660 కోట్ల కాంట్రాక్ట్ అని అన్నారు. ఎప్పటికీ బీఆర్ఎస్ ఏ పార్టీలో విలీనమయ్యే ప్రసక్తే లేదని, తెలంగాణ ఉన్నంత కాలం బీఆర్ఎస్ ఉంటుందని కేటీఆర్ చెబుతున్నాఅసలు చర్చ మాత్రం విలీనం పైనే జరుగుతుంది. మరి కేటీఆర్ చేస్తున్న విమర్శలు ఆయనకే రాజకీయంగా బూమరాంగ్ అవుతున్నాయా? అన్న అనుమానం బీఆర్ఎస్ నేతల్లో కలుగుతోంది. ఇప్పుడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విలీనంపైనే ఎక్కువగా వివరణ ఇచ్చుకోవాల్సి వస్తోంది.

# పెద్దపులి దాడిలో లేగ దూడ మృతి.. మంచిర్యాల జిల్లా ప్రజలు జాగ్రత్త !

- మొదటి పేజీ తరువాయి

ప్రాంత వాసులు భయం గుప్పిట్లో ఇళ్లకే పరిమితమయ్యారు. ఫారెస్ట్ అధికారులు చెప్పిన వివరాల ప్రకారం.. కాసిపేట మండలం ధర్మారావు పేట గ్రామపంచాయతీ పరిధిలోని రొట్టెపల్లి అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తోంది. ఆదివారం (జులై 27) పెద్ద పులి దాడిలో లేగ దూడ మృతి చెందింది. దీంతో అటవీశాఖ అధికారులు గ్రామస్తులను అప్రమత్తం చేశారు. ధర్మారావు పేట అటవీ ప్రాంతం రూట్ లో వెళ్లే వారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

**మంచిర్యాల జిల్లాలో తరచుగా పులల సంచారం:**

మంచిర్యాల జిల్లాలో పులుల సంచారం ఇది మొదటిసారి కాదు. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామ పంచాయతీ పరిధిలోని అటవీ ప్రాంతంలో పులి సంచరిస్తూ కనబడింది. కన్నాల పెద్దబుగ్గ ఆలయానికి వెళ్లే రోడ్డు దాటిన పెద్దపులి దట్టమైన అడవిలోకి వెళ్లినట్లు ఆఫీసర్లు పేర్కొన్నారు. పెద్దపులి సంచరించే ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ పులి అసిఫాబాద్ జిల్లా తిర్యాణి అటవీ ప్రాంతం నుంచి వచ్చి ఉంటుందని, అది బీ2 పులి కావచ్చని అభిప్రాయపడ్డారు.

ఆ తర్వాత రెండు వారాలకు మరోసారి అచ్చలాపూర్ మండలంలోని గోపాలపూర్ అడవుల్లో మరోసారి కనిపించింది పులి. అక్కణ్నుంచి బెల్లంపల్లి మండలం చర్లపల్లి వైపు వెళ్లినట్టు ఫారెస్ట్ అధికారులు పులి ముద్రలను గుర్తించారు.

## బోరబండకు రూ. 12 కోట్లు నిధులు కేటాయిస్తాం..

# అభివృద్ధి చేసుకుందాం

- మొదటి పేజీ తరువాయి

రూ. 10 నుంచి 12 కోట్ల రూపాయలు నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు మంత్రి వివేక్. బూత్ కమిటీలను స్ట్రాంగ్ చేసుకొని భవిష్యత్తులో బోరబండను అభివృద్ధి చేసుకుందామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు మంత్రి వివేక్. ఇంచార్జ్ మంత్రి పొన్నం పైన ఒత్తిడి తెచ్చి ఇంకా ఎక్కువ నిధులు తెచ్చుకోవాలని అన్నారు.

రేషన్ కార్డుల కోసం పదేళ్లుగా ఎదురు చుసినవారికి రేవంత్ సర్కార్ లో రేషన్ కార్డ్స్ వస్తున్నాయని అన్నారు. బోరబండ డివిజన్ కు సంబంధించి కార్డు వచ్చిన, రానివారి లిస్ట్ రెడీ చేయాలని అన్నారు. రెండు వందల యూనిట్ల ఫ్రీ కరెంటు ఇస్తున్నామని.. రాజీవ్ ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంచుకున్నామని అన్నారు మంత్రి వివేక్. ఇందిరమ్మ ఇళ్లను ఎక్కువ ఇచ్చేందుకు ప్లాన్ చేస్తున్నామని.. ఇక్కడ ఇంకా అవసరం ఉంటే ఇస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు సన్న బియ్యం ఇస్తున్నామని.. మన పిల్లలకు మంచి భోజనం పెడ్తున్నామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలని, తాము అండగా ఉంటామని అన్నారు. బోరబండకు కావాల్సినన్ని నిధులు కేటాయించే బాధ్యత తనదేనని అన్నారు మంత్రి వివేక్.

## కేటీఆర్ గురించి సీఎం రమేశ చెప్పింది నిజమే

- మొదటి పేజీ తరువాయి

ఏర్పాటు చేస్తానని, మధ్యవర్తిత్వం కూడా వహిస్తానని చెప్పారు. కేటీఆర్ వాడిన భాషను తీవ్రంగా తప్పుబట్టిన బండి సంజయ్, కేటీఆర్ భాషను మార్చుకోవాలని, లేదంటే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బీఆర్ఎస్‌ను “తండ్రి, కొడుకు, అల్లుడు” పార్టీగా అభివర్ణించిన బండి సంజయ్, బీఆర్ఎస్ అవినీతిలో కూరుకుపోయిందని, బీజేపీలో విలీనం అయ్యే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కంచ గచ్చిబౌలి భూములు, ఓ రోడ్ కాంట్రాక్టు విషయంలో కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేయగా... సీఎం రమేశ్ అంతకు రెట్టింపు స్థాయిలో స్పందించడం తెలిసిందే. ఎన్నికల్లో కేసీఆర్ టికెట్ ఇవ్వకపోతే, కేటీఆర్ తన వద్దకు వచ్చి వాపోయాడని సీఎం రమేశ్ వెల్లడించారు. దాంతో తాను జోక్యం చేసుకుని కేటీఆర్ కు టికెట్ ఇప్పించానని సీఎం రమేశ్ సంచలన ఆరోపణలు చేశారు. ఇది నిజం కాదని కేటీఆర్ చెప్పగలరా? అని సవాల్ విసిరారు.

## తెలంగాణ ఉన్నంత కాలం బీఆర్ఎస్ ఉంటది.. ఎవరితోనూ కలిసే ప్రసక్తే లేదు

- మొదటి పేజీ తరువాయి

సంక్షేమ పథకాలు ఆగలేదు. కానీ ఇప్పుడు అన్నీ ఉన్నా పథకాలు అమలు కావడం లేదు. అటు ఇటు కానోడు పరిపాలిస్తే ఇలాగే ఉంటది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇలాంటి ఇజ్జత్ లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినే చూస్తున్నాం. మన ఖర్మకాలి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాడు. ప్రభుత్వం ఎటుంటే పోలీసులు అటుంటారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ను గెలిపించాలి. కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి అని అన్నారు. లిక్కర్ కేసులో కవితపై విచారణ ఆపేస్తే బీఆర్ఎస్ ను బీజేపీలో విలీనం చేస్తామని కేటీఆర్ చెప్పినట్లు ఏపీ ఎంపీ సీఎం రమేశ్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బీజేపీ, బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం నడుస్తోంది.

## కాంగోలో మారణహోమం.. చర్చిపై ఉగ్రవాదుల దాడి.. 21 మంది మృతి

- మొదటి పేజీ తరువాయి

చేయడంతో 21 మంది మృతి చెందారు. అల్లైడ్ డెమొక్రటిక్ ఫోర్స్ కు చెందిన ఉగ్రవాదులు అర్ధరాత్రి కోమండా చర్చిలో దాడికి దిగారు. ఈ దాడిలో చర్చితో పాటు చుట్టుపక్కల ఉన్న ఇండ్లు, షాపులు ధ్వంసం అయ్యాయి. ఉగ్రదాడిలో చర్చి లోపల, బైట ఉన్న వ్యక్తులు మొత్తం 21 మంది చనిపోయారు. దుండగుల కోసం వేట కొనసాగుతోందని సివిల్ సొసైటీ కోఆర్డినేటర్ డ్యూడన్నే దూరంతబో తెలిపారు. ఈ దాడిపై కాంగో ఆర్మీ స్పందించింది. చర్చిలోకి ఆయుధాలతో కూడిన వ్యక్తి ప్రవేశించాడు. ఆయుధాలతో మారణహోమం సృష్టించాడని ఆర్మీ పేర్కొంది.ఇస్లామిక్ స్టేట్ తో సంబంధాలున్న రెబల్ గ్రూప్ %ూణఖీ%.. ఉగాండా, కాంగో రిపబ్లిక్ బార్డర్ లో ఉగ్రకార్యకలాపాలకు పాల్పడుతుంటుంది. గత పదేళ్లుగా కాంగోలో ఉగ్రకార్యకలాపాలకు పాల్పడుతూ వస్తున్నారు.

# రేవంత్ రెడ్డి నుంచి మాటలు కాదు... చేతలు కావాలి

- మొదటి పేజీ తరువాయి

“గతంలోనూ ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు జరిగితే, మరోసారి ఇలాంటివి చోటుచేసుకుంటే చర్యలు తీసుకుంటానని ముఖ్యమంత్రి అన్నారు... మరి ఉయ్యాలవాడ ఘటన ఎలా జరిగింది? సీఎం ఆదేశాలు అధికారులు పాటించడం లేదా? ఢిల్లీకి వెళ్లడానికి దొరికిన సమయం, విద్యార్థుల సమస్యలపై మాట్లాడేందుకు దొరకదా? ఫుడ్ పాయిజనింగ్ అంశాన్ని అసెంబ్లీలో చర్చకు పెట్టాలి... మానవ హక్కుల కమిషన్, హైకోర్టు వీటిని సుమోటోగా స్వీకరించి విచారణ జరపాలి... రేవంత్ రెడ్డీ... మాపై కోపం ఉంటే మమ్మల్ని జైల్లో పెట్టండి... అంతేగానీ విద్యార్థుల భవిష్యత్ తో ఆడుకోకండి” అంటూ హరీశ్ రావు వ్యాఖ్యానించారు.

## పార్టీ విలీనం కోసం సీఎం రమేశ ఇంటికి వెళ్లారో లేదో కేటీఆర్ చెప్పాలి

- మొదటి పేజీ తరువాయి

బీఆర్ఎస్ ను విలీనం చేస్తామని చెప్పారా, లేదా? బీఆర్ఎస్ ఓ అవినీతి పార్టీ అని, ఆ పార్టీని కలుపుకునేది లేదని బీజేపీ హైకమాండ్ చెప్పింది నిజం కాదా? పలు సామాజిక వర్గాలపై మీరు తీవ్ర వ్యాఖ్యలు చేయలేదా? ఈ వ్యవహారాన్ని పక్కదారి పట్టించకుండా దమ్ముంటే సీఎం రమేశ్ అడిగిన వాటికి కేటీఆర్ సమాధానం చెప్పాలి” అని ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## చిత్తూరు జిల్లాలో ఏనుగుల దాడిలో రైతు మృతి... పవన్ కల్యాణ్ స్పందన

ఆంధ్రప్రదేశ్‌లో జనావాసాల్లో ఏనుగుల దాడులు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ అటవీశాఖ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఏనుగులు సంచరించే మార్గాలపై పర్యవేక్షణ ఉంచాలని స్పష్టం చేశారు. చిత్తూరు జిల్లాలో ఏనుగుల దాడిలో మరో రైతు మరణించిన ఘటన తర్వాత, ఆయన ఈ సమస్యను తీవ్రంగా పరిగణించారు.

చిత్తూరు జిల్లాలోని కొత్తూరు గ్రామంలో రామకృష్ణ రాజు అనే రైతు పొలంలోకి వెళ్లినప్పుడు ఏనుగుల దాడిలో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెంటనే అటవీశాఖ అధికారుల నుంచి వివరాలు సేకరించారు. గత మూడు నెలలుగా సుమారు 15 ఏనుగుల గుంపు ఈ ప్రాంతంలో సంచరిస్తూ వ్యవసాయ భూములను ధ్వంసం చేస్తోందని అధికారులు వెల్లడించారు. అటవీశాఖ ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, ఈ ఏనుగులు మానవ జీవితాలకు, పంటలకు ముప్పుగా మారాయని తెలిపారు. 2011 నుంచి ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఏనుగుల దాడుల్లో సుమారు 25 మంది మరణించినట్లు అటవీ అధికారులు వివరించారు.

ఈ నేపథ్యంలో, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అటవీశాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. ఏనుగుల గుంపులు సంచరించే మార్గాలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని, ఆయా ప్రాంతాల్లోని రైతులకు ముందస్తు సమాచారం అందించాలని ఆదేశించారు. మరణించిన రైతు కుటుంబానికి అటవీశాఖ, జిల్లా యంత్రాంగం తరపున సానుభూతిని తెలియజేసి, నష్టపరిహారం అందించాలని సూచించారు.

గతంలో, పవన్ కల్యాణ్ ఏనుగుల దాడులను నివారించడానికి ఏఐ ఆధారిత ట్రాకింగ్ మరియు అధునాతన హెచ్చరిక వ్యవస్థలను అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. కర్ణాటకలో విజయవంతమైన ఏఐ ఆధారిత ఏనుగుల ట్రాకింగ్ కార్యక్రమాలను అధ్యయనం చేసి, ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేయాలని సూచించారు.

ఇప్పటికే కర్ణాటక నుంచి 4 కుంకీ ఏనుగులు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చాయి. ఈ ఏనుగులకు శిక్షణనిచ్చి, సమస్యాత్మక ప్రాంతాల్లో మోహరింపజేయనున్నారు. అంతేకాకుండా, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఏనుగులు ఆకర్షించే అరటి, చెరకు వంటి పంటలకు బదులుగా తక్కువ ఆకర్షణీయమైన మినుములు, పప్పుధాన్యాలు వంటి పంటలను సాగు చేయాలని రైతులకు సలహా ఇవ్వాలని ఆయన అన్నారు.

## తమిళనాడు సీఎం స్టాలిన్ నివాసానికి బాంబు బెదిరింపు

తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నివాసానికి బాంబు బెదిరింపు రావడంతో రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేగింది. అయితే, విస్తృత తనిఖీల అనంతరం ఇది తప్పుడు బెదిరింపు అని తేలింది. ముఖ్యమంత్రి నివాసంపై దాడికి బెదిరించిన గుర్తు తెలియని వ్యక్తి కోసం పోలీసులు ముమ్మర గాలింపు చేపట్టారు.

ఆదివారం ఉదయం చెన్నైలోని పోలీసు కంట్రోల్ రూమ్‌కు ఒక అజ్ఞాత వ్యక్తి నుంచి ఫోన్ కాల్ వచ్చింది. కాల్ చేసిన వ్యక్తి చెన్నైలోని అల్వార్‌పేటలో ఉన్న ముఖ్యమంత్రి స్టాలిన్ నివాసంలో బాంబు పెట్టినట్లు తెలిపాడు. ఈ సమాచారం అందిన వెంటనే పోలీసులు అప్రమత్తమయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే చెన్నై నగర పోలీసులు, బాంబు డిస్పోజల్ స్క్వాడ్, స్నిఫర్ డాగ్‌లతో ముఖ్యమంత్రి నివాసానికి చేరుకున్నారు. నివాసం లోపల, బయట అణువణువు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పరిసర ప్రాంతాల్లోని భద్రతను కూడా కట్టుదిట్టం చేశారు. బాంబు డిటెక్షన్, డిస్పోజల్ బృందాలు సుమారు గంటన్నర పాటు విస్తృతంగా తనిఖీలు నిర్వహించాయి.

సుదీర్ఘ తనిఖీల అనంతరం, ఎలాంటి పేలుడు పదార్థాలు లేదా అనుమానాస్పద వస్తువులు లభ్యం కాలేదు. ఇది కేవలం నకిలీ బెదిరింపు కాల్ అని అధికారులు నిర్ధారించారు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.ఈ తప్పుడు బెదిరింపు కాల్ వెనుక ఎవరున్నారనే దానిపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. కాల్ చేసిన ఫోన్ నంబర్ ఆధారంగా నిందితుడిని గుర్తించే ప్రయత్నాలు చేస్తున్నారు.

ముఖ్యమంత్రి స్టాలిన్ నివాసానికి మాత్రమే కాకుండా, ఇటీవల తమిళగ వెట్రి కజగం (టీవీకే) అధినేత, ప్రముఖ నటుడు విజయ్ నివాసానికి కూడా ఇలాంటి బాంబు బెదిరింపు కాల్ వచ్చిందని పోలీసులు వెల్లడించారు. అది కూడా తప్పుడు కాల్ అని తేలింది. ఈ రెండు ఘటనల మధ్య ఏమైనా సంబంధం ఉందా అనే కోణంలోనూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## బాబు షూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించిన, వైసీపీ శ్రేణులు





**పెన్ పవర్ హుకుంపేట జూలై 27** హుకుంపేట మండలం గణేరుపుట్టు మెరకచింత అండీభ చీకుమద్దుల, జర్రకొండ పంచాయతీ లలో హుకుంపేట వైస్సార్సీపీ మండల అధ్యక్షులు పాంగి. అనిల్ ఆధ్వర్యంలో– బాబు షూరిటీ –మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు మరియు గ్రామస్తాయి కమిటీ లు ఏర్పాటు,చేసాము అని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తాయి అధ్యక్షులు, ప్రధానకార్యదర్శిలు, కార్యదర్శులు, గ్రామస్తులు సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది అని. పార్టీ బలోపేతం కోసం ప్రతిఒకరు తమ వంతు కృషి చెయ్యాలి అని అయన అన్నారు. కూటమి ప్రభుత్వం హామీలు ఇచ్చిన సూపర్ సిక్సలు ఎక్కడ జరిగింది అని అయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమానికి, కొంతిలి సర్పంచ్ రేగం. రమేష్ ఉపాధ్యక్షులు కాకరి. వెంకటరావు, అండీభ పంచాయతీ ఎక్స్ ఎంపీటీసీ, లక్ష్మి, జర్రకొండ సర్పంచ్ చిట్టిబాబు మెరకచింత, సూపర్ సర్పంచ్, వెంకట్, గణేరుపుట్టు వైస్ సర్పంచ్ మజ్జి. మాత్యరాజు, మరియు ప్రతి గ్రామంలో ఎన్నుకున్న అధ్యక్షులు, ప్రధానకార్యదర్సులు సెక్రటరీ లు పార్టీ నాయకులు కర్రన్న, కొండబాబు శివాజీ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఎస్టీ కమీషన్ చైర్మన్ డి.వి.జి కు ఘన సన్మానం...



**కురుపాం /సాలూరు, పెన్ పవర్, జూలై -27,** పార్వతీపురం మన్యం జిల్లా. సాలూరు మండలం. బాగువలస గ్రామ ప్రజలు స్వగ్రామానికి విచ్చేసిన ఎస్టీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ డి.వి.జి శంకరరావు గారిని,నేటితో ఆయన పదవీకాలం ముగుస్తున్న సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఆదివాసీ సమాజానికి ఆయన అందించిన సేవల్ని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన వారికి కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఇంత బాధ్యతాయుతమైన పదవిలో అవకాశం ఇచ్చిన నాటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారికి,కొనసాగించి సహకరించిన నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదములు తెలిపారు. సత్కరించిన వారిలో గ్రామ పెద్దలు మత్స భాస్కరరావు, వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్,దాలినాయుడు,గేదెల మోహన్ రావు,తదితరులు ఉన్నారు.

## ఉత్తరాంధ్ర నేతలకు అత్యున్నత గౌరవమ్ ఇస్తున్న చంద్రబాబు.

- సంతోషం వ్యక్తపరిచిన రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్



**చోడవరం పెన్ పవర్ జూలై 27:** ఉత్తరాంధ్ర అభివృద్ధి చేయటంలోనే కాకుండా అక్కడినాయకులని ప్రోత్సహించటం లో కూడా తెలుగుదేశం ముందుంటుందని విషయం మరో సారి స్పష్టంఅయింది.

ఉత్తరాంధ్ర నుంచి అశోక గజపతిరాజుకు గోవా గవర్నర్ పదవి రావటం, కింజరపు రామ్మోహన్ నాయుడు కి కేంద్ర విమానయన మంత్రిని చేయటం,సామాన్య కుటుంబం నుంచి వొచ్చిన సాధారణ కార్యకర్త కానిశెట్టి అప్పనాయుడును ఎంపీగా చేయటం తెలుగుదేశం పార్టీ కే సాధ్యం, విద్యాసంస్థల స్థాపనకు,ఆలయాలకు వేల ఎకరాలు దారదత్తం చేసిన అశోక్ గజపతిరాజుకి గవర్నర్ పదవి రావటం గర్వకారణం అని నీతి నిజాయతికి నెలవుటద్ధం ల ఉన్న ఇతన్ని గత వైసిపి ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టి మానసిక క్షోబకి గురిచేసింది. ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం వొచ్చి ఏడాది పాలనలోనే విశాఖ కి టిసిఎస్, కాగ్నిజెంట్,ఐటి సేజ్, స్టిల్ ప్లాంట్, రైల్వేజోన్,ఇలా ఏడాదిలో ఎన్నో సాధించారు అని ఇది ఉత్తరాంధ్ర జిల్లాలపైన, ప్రజలపైన చంద్రబాబునాయుడు చూపిస్తున్న ఆదరణ, అభిమానం కి నిదర్శణం అని రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడా. నాగ గంగాధర్ ఆనందం వ్యక్త పరిచారు

# జిల్లాలో ఎరువుల కొరత లేదు..

- మన్యం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్...



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, జూలై 27 :** జిల్లాలో ఎరువుల కొరత లేదని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు . ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో ఎరువుల పంపిణీ పరిస్థితిని పర్యవేక్షణ చేస్తున్నామని, పలు మండలాల్లో రైతు సేవా కేంద్రాల్లో ఎరువుల లభ్యత, పంపిణీ జరుగుతున్న విధానాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. రైతులు యూరియాను అధిక మొత్తంలో వాడరాదని ఆయన కోరారు, ఇది పంటకు హాని కలిగిస్తుందని ఆయన చెప్పారు. ఎరువులను సముచితంగా ఉపయోగించు కోవాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. జిల్లాలో అవసరమైన పరిమాణంలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఎరువుల కోసం అనవసరపు ఆందోళన అవసరం లేదని ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు. జూలై చివరి నాటికి జిల్లాలో దాదాపు 11,327 టన్నుల యూరియా అవసరమవుతుందని అంచనా వేయగా, ఇప్పటివరకు 12,544 టన్నులు జిల్లాకు సరఫరా అయ్యాయని ఆయన చెప్పారు.

గడచిన ఖరీఫ్-24 సీజన్లో ఇప్పటి వరకు 9,465 టన్నుల యూరియాను వినియోగించారని, జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ 25 సీజన్లో ఇప్పటివరకు 9,557 టన్నుల యూరియా వినియోగించగా, మిగిలినది ఆర్ ఎస్ కె లు, సొసైటీలలో అందుబాటులో ఉందని, ఇటీవల 600 టన్నుల %=జఖీ% కంపెనీ యూరియా జిల్లాకు చేరాయని ఆయన తెలిపారు. జిల్లాకు మరో 3, 4 రోజుల్లో క్రిభ్కో కంపెనీకి చెందిన యూరియా రానుందని, పంటల సాగు నమోదైన మండలాలకు ప్రాధ్యాన్యతా క్రమంలో యూరియాను కేటాయిస్తున్నామనీ, ప్రైవేట్ డీలర్ల వద్ద 966 టన్నులు, సొసైటీలు, రైతు సేవ కేంద్రాల వద్ద 1800 టన్నులు యూరియా, మార్కెఫెడ్ వద్ద 120 టన్నుల బఫర్ యూరియా నిలువలు ప్రస్తుతం రైతులకు అందుబాటులో ఉన్నాయని ఆయన వివరించారు. రైతులకు రానున్న ఆగష్టు సెప్టెంబర్ నెలల్లో కూడా జిల్లా అవసరాలకు సరిపడా యూరియా రానున్నదని, ముందస్తుగా ఎక్కువ బస్తాలు కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని విజ్ఞప్తి చేశారు. యూరియా కావాల్సిన రైతులు సొంతముగా విక్రయ కేంద్రాన్ని సందర్శించి, వారి బయోమెట్రిక్, ఆధార్ వివరాలు ఇ - పాస్ లో ఆన్ లైన్ విధానంలో నమోదు చేసి ఎరువుల కొనుగోలు చేయాలని సూచించారు.

మిగతా ఎరువులైన డీఏపీ, పోటాష్, సూపర్ ఫాస్ఫేట్, కాంప్లెక్స్ ఎరువులు సమృద్ధిగా జిల్లాలో అందుబాటులో ఉన్నాయని, జిల్లాలో ఇప్పటి వరకు 245 రైతు సేవ కేంద్రాల ద్వారా 7,235 టన్నులు, 22 సొసైటీల ద్వారా 1,369 టన్నుల యూరియా, డీఏపీ ఎరువులను పంపిణీ చేశామని ఆయన తెలిపారు. యూరియా వినియోగాన్ని తగ్గించటానికి ఇటీవల అనేక ప్రత్యామ్నాయ మార్గాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ద్రవ రూప ఎరువులైన, నానో యూరియా, డీఏపీ ఎరువులను రైతు సేవ కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచామని అన్నారు. ఎరువులకు సంబంధించి ఏవైనా సూచనలు, మార్గదర్శకాలు, సమాచారం అవసరమైతే జిల్లా వ్యవసాయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌కు (7989434766) కాల్ చేయవచ్చని ఆయన తెలిపారు.

## జాతీయ పసుపు బోర్డు చైర్మన్‌ను కలిసిన జనసేన నేత డాక్టర్.వంపూరు గంగులయ్య





**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 27:** తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్ జిల్లాలో జాతీయ పసుపు బోర్డు ఛైర్మన్ పల్లే గంగారెడ్డి ని అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్.వంపూరు గంగులయ్య , ప్రముఖ పసుపు పారిశ్రామిక వేత్త సుజిత రెడ్డితో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో ఆదర్శ పసుపు రైతు తిరుపతి రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన ప్రాంతాల్లో పసుపు సాగును అభివృద్ధి పరచే అవకాశాలపై చర్చ జరిగింది. డాక్టర్ గంగులయ్య మాట్లాడుతూ, “అల్లూరి సీతారామరాజు జిల్లా లో గిరిజన రైతులు సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తున్న పసుపు సంవత్సరానికి సుమారు 50,000 మెట్రిక్ టన్నుల దిగుబడి ఇస్తోంది. రసాయనిక పద్ధతులు లేని ఈ సాగు వల్ల కర్క్యూమిన్ శాతం అధికంగా ఉండే అధిక నాణ్యత గల పసుపు ఉత్పత్తి అవుతోంది” అని పేర్కొన్నారు. ఇలాంటి విలువైన ఉత్పత్తికి సరైన మార్కెట్ మద్దతు కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని, ముఖ్యంగా జాతీయ టర్మరిక్ బోర్డు దృష్టిలో పెట్టుకొని స్థానికంగా చిన్నపాటి ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని కోరారు. తద్వారా రైతులకు గిట్టుబాటు ధర లభించడంతోపాటు ఉపాధి అవకాశాలు కూడా మెరుగవుతాయని అభిప్రాయపడ్డారు. అలాగే, అధిక దిగుబడి సాధించేందుకు అవసరమైన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించేందుకు గిరిజన రైతుల కోసం ప్రత్యేక వర్క్‌షాప్‌లు నిర్వహించాల్సిన అవసరం ఉందని డాక్టర్.గంగులయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో సుజిత రెడ్డి కూడా పాల్గొని పసుపు పారిశ్రామిక రంగంలో మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశం గిరిజన పసుపు రైతులకు కొత్త ఆశలు నింపిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## విద్యుత్ సంస్కరణ చట్టం విధానం ఉపసంహారించుకోవాలని డిమాండ్ చేసిన సిపిఎం




**చోడవరం పెన్ పవర్ జూలై 27:** వడ్డాది గ్రామంలో ఎస్సీ కాలనీలో విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించుకుంటా అడ్డుకోవాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వడ్డాది ఎస్సీ కాలనీలో ఇంటింటికి ప్రచారం చేయడం జరిగింది సిపిఎం పార్టీ నాయకులు ఎస్ వి నాయుడు పి సాంబశివరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం విద్యుత్ సంస్కరణ చట్టం విధానాలను ఉప సంహారించుకోవాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వ విధానాలు రాష్ట్ర ప్రభుత్వం మరింత వేగవంతం చేయడం ప్రజలకు నష్టం కలిగించే విధంగా అదా నీ స్మార్ట్ మీటర్ను ఇంటికి బిగించడం వలన ప్రజల పైన విపరీతమైన అధిక భారం పడుతుందని అన్నారు స్మార్ట్ మీటర్లు బిగించిన చోట ఇప్పుడున్న కరెంట్ బిల్లు కంటే నాలుగు రెట్లు బిల్లు అదనంగా వస్తుంది పేద ప్రజలు సామాన్య ప్రజలు చిన్న చిన్న పరిశ్రమలు చిన్న షాపులు మెడకు గుదు బండగా తయారవుతుంది ఇప్పటివరకు వ్యాపార సంస్థలకు షాపులకు ఈ స్మార్ట్ మీటర్లు బిగించారని దీనివల్ల విపరీతమైన కరెంట్ బిల్లులు చెల్లించలేకపోతున్నామని అన్నారు ఇప్పుడు ఉన్న కరెంటు మీటర్ను తీసేసి అదాని స్మార్ట్ మీటర్లకు సంబంధించిన కొత్త మీటర్లు బిగించడం అన్యాయమని డిమాండ్ చేశారు స్మార్ట్ మీటర్లకు సెల్ఫోన్ పద్ధతిలో ముందుగా డబ్బులు చెల్లించి రీఛార్జ్ చేయించుకోవాలని ఇంటింటికి వచ్చి రీడింగు తీరని బిల్లులు ఎవరో ఆన్లైన్ లోనే ఆదాని కంపెనీకి రీడింగు చూపిస్తుందని ఆన్లైన్లో బిల్లులు పంపుతుంది సమాధానం కూడా చెప్పే నాధుడు ఉండడు అమౌంట్ అయిపోతుండగా ముందుగానే మెసేజ్ పెడతారు రీఛార్జ్ చేయించుకోవాలని మెసేజ్ చూసుకో పోయిన డబ్బులు లేకపోయినా కరెంట్ ఆగిపోతుందని ఇప్పుడిలాగే 15 రోజులకు ఆగి కట్టే అవకాశం లేకుండా పోతుంది కరెంట్ చార్జీలు తగ్గిస్తామని అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వాలు యాడాది లోనే 15.485 కోట్లు సర్దుబాటు చార్జీల రూపంలో ప్రజల పైన భారాలు వేసింది గత వైసిపి ప్రభుత్వం బాటలోనే ఈ ప్రభుత్వం నడుస్తుందని బడా కంపెనీలు లాభాలు ప్రభుత్వం అధినేతలు జోబిలను నింపుకోవడం కోసమే మన పైన విద్యుత్ బిల్లులు ఎక్కువగా వేస్తున్నారు నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల పేరుతో కేంద్రం విద్యుత్ చట్టానికి సంస్కరణలు పూనుకుంది నిబంధనలో మార్చి దేశంలో ప్రతి వినియోగదారుడికి స్మార్ట్ మీటర్ల బిగించాలని రాష్ట్రాలు ఆదేశించింది విద్యుత్ రంగం మొత్తాన్ని ప్రైవేటు సంస్థలకు ధారాతత్వం చేయాలని బిజెపి ప్రభుత్వం బడా పెట్టుబడిదారులకు లాభం చేకూర్చే విధంగా ఈ ప్రభుత్వ విధానాలు అమలు చేస్తున్నారు కావున అదా నీ స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో అన్ని ఏరియాల్లో ప్రజలందరికీ చైతన్యవంతం చేసి భవిష్యత్తులో స్మార్ట్ మీటర్లు రాకుండా అడ్డుకోవాలని తీవ్రంగా ఖండిస్తుంది

## స్టాండింగ్ కమిటీ ఎన్నికల అంశాలపై సమీక్ష

ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జులై 27 :** జనసేన పార్టీ విశాఖ నగర కార్యాలయంలో జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, ఎమ్మె ల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, రూరల్ అధ్యక్షులు, పెందుర్తి ఎమ్మెల్యే రమేష్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర చైర్మన్ శివశంకర్ ఆధ్వర్యంలో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావే శంలో వివిధ నియోజకవర్గాల ఇంచార్జిలు, జీవీఎంసీ కార్పొరేటర్ లు హాజరయ్యారు. ఈ సమావేశంలో ముఖ్యంగా రానున్న స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు సంబంధించిన అంశాలపై చర్చించారు. అదేవిధంగా వివిధ నియోజకవ ర్గాల సంబంధించిన అంశాలపై కూలంకుశంగా మాట్లాడారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు , సిద్ధాంతాలు అనుగుణంగా రాబోయే రోజుల్లో చేపట్టబోయే వివిధ అంశాలపై మరియు పార్టీ సంస్థాగత నిర్మాణం కమిటీలు సంబంధించిన అంశాలను కూడా చర్చించారు .కార్యక్రమంలో నియోజవర్గ ఇన్చార్జీలు ఉషాకిరణ్, ప్రశాంతి సందీప్, శివ ప్రసాద్ రెడ్డి , జి ఎం సి డిప్యూటీ మేయర్ గోవింద రెడ్డి, జి ఎం సి జనసేన ఫ్లోర్ లీడర్ వసంతలక్ష్మి,కార్పొరేటర్లు బెహరా భాస్కర రావు, నాగరాజు, సాదిక్, ఉషశ్రీ లీలావతి, మేరీ జోన్స్ , సూర్య కుమారీ ఇతర కార్పరేటర్లు పాల్గొన్నారు

## నేడు కలెక్టరేట్ పీజీఆర్ఎస్ కు రెవెన్యూ శాఖ మంత్రి

- కలెక్టర్ తో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్న అనగాని సత్యప్రసాద్



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం, జూలై 27 :** కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్)కు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ రానున్నారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ తరపున డి.ఆర్.ఓ. బి.హెచ్. భవానీ శంకర్ ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం వరకు మంత్రి ప్రజలకు అందుబాటులో ఉండి నేరుగా వినతులు స్వీకరిస్తారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# గిరిజన సాంప్రదాయ పద్ధతిలో పర్యాటకులకు విడిది సౌకర్యం



● గిరిజన పర్యాటక అభివృద్ధి మేనేజర్ జి. దాసు

**చింతపల్లి పెన్ పవర్ జూలై 27:-** పర్యాటక ప్రాంతాల్లో సాంప్రదాయ పద్ధతిలో వసతి సౌకర్యం కల్పించడంతో పాటు గిరిజనులకు ఆర్థికంగా ప్రోత్సాహం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా పర్యాటక శాఖ మేనేజర్ గరికన దాసు అన్నారు. మండలంలో గల పర్యాటక ప్రాంతాలైన లంబసింగి , తాజంగి పంచాయతీలలో పలు గ్రామాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పర్యాటక ప్రాంతాలైన మారేడుమిల్లి ,లంబసింగి, అరకు ప్రాంతాల్లో ట్రైబల్ హోమ్ స్టే పేరిట ప్రాచీన గిరిజన సాంప్రదాయ పద్ధతుల్లో విడిది చేయడానికి ఏర్పాట్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కార్యాచరణరూపొందించాయని తెలిపారు. ఇందులో భాగంగా పర్యాటక ప్రాంతాలైన చీకటి మామిడి, రింగుడు మెట్ట, లంబసింగి, బంతి బయలు ,భీమనాపల్లి లబ్బంగి తాజంగి రిజర్వాయర్ తాజాగా ఎంపిక చేసిన గ్రామాలలో ఐదు నుండి పది గృహాలను గుర్తించి గృహ యజమానుల ఆసక్తి మేరకు హోం స్టేలుగా మార్పు చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గిరిజనుల ఆసక్తి మేరకు విడిది గృహంలో పర్యాటకులకు అన్ని మా మౌలిక సౌకర్యాల కల్పనకు ఒక్కొక్క ఇంటికి రెండు నుండి మూడు లక్షల వ్యయం చేయనున్నట్లు ఆయన తెలిపారు . ఈ వసతి గృహంలో వచ్చే ఆదాయం గృహ యజమానులకు వర్తిస్తుంది అన్నారు. గిరిజనుల ఆర్థిక అభివృద్ధికి కొంతమేర సహాయ పడాలని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే మారేడుమిల్లిలో సర్వే పూర్తి అయిందని అరకు లో ఈ సర్వేను సోమ,మంగళవారం లో చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పర్యాటక సీజన్ నాటికి ఈ హోం స్టేలను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటకశాఖ ఆర్కిటెక్ నిషిత గోయల్, డి ఈ పి. రాము, లంబసింగి రిసార్ట్ మేనేజర్ అప్పలనాయుడు, లంబసింగి, తాజంగి సర్పంచులు కొర్ర శాంతి కుమారి, వంతల మహేశ్వరి, వైసిపి నాయకులు మాజీ సర్పంచ్ కుర్రా రఘునాథ్, దేపూరి గిరి, నూకరాజు, సరమండ నాగరాజు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎం.వి.ఎస్ ప్రసాద్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 27**:సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం సందర్భంగా గూడెం కొత్తవీధి మండలం దేవరాపల్లి గ్రామంలో బీజేపీ కార్యకర్తలు, నాయకులతో రాష్ట్ర పార్టీ కార్యదర్శి, మాజీ జి.సి.సి చైర్మన్ ఎం.వి.ఎస్ ప్రసాద్ సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ, "ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలవుతున్న ప్రస్తుత దశలో ప్రజలకు ఆ వివరాలు చొచ్చినట్టు తెలియజేయడం కార్యకర్తలు, నాయకుల బాధ్యత. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు గ్రామస్థాయిలో ప్రజలకు చేరవేయడంలో మీరు కీలక పాత్ర పోషించాలి," అని దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో మండల కార్యనిర్వాహక కార్యదర్శి ప్రసాద్, గ్రామ కమిటీ సహాయ కార్యదర్శి లక్ష్మణరావు, సీనియర్ నాయకులు రాజారావు, రామకృష్ణ పాల్గొన్నారు. గ్రామస్థాయిలో పార్టీ బలపడేలా చర్యలు తీసుకోవాలని మరియు ప్రజలలో విశ్వాసం పెరిగేలా కార్యకలాపాలు నిర్వహించాలని నాయకులకు సూచించారు.

## లోతేరు సచివాల సిబ్బందికి ఘన సన్మానం.



**పెన్ పవర్, జూలై 27**:అల్లూరి జిల్లా అరకులోయ మండలం లోతేరు గ్రామపంచాయతీ సచివాలయం సిబ్బందికి ఆదివారం గ్రామస్తులు ఘన సన్మానం నిర్వహించారు. వివరాలు ఇలా ఉన్నాయి. సర్పంచ్ గుబాయి కళావతి ఆధ్వర్యంలో లోతేరు గ్రామపంచాయతీ ప్రజలు సచివాలయం సిబ్బందికి ఆదివారం వీడ్కోలు సభ నిర్వహించారు. సర్పంచ్ గుబాయి కళావతి పంచాయతీ కార్యదర్శి, వార్డు మెంబర్స్, గ్రామ ప్రజల సమక్షంలో సచివాలయ సిబ్బందికి పూల బొకేలు ఇచ్చి, దుస్సాలువలతో ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ ప్రజలకు మరింత సేవలు అందించాలని మనం చేస్తున్న వృత్తి ఇష్టంగా చేయాలని దృఢ సంకల్పంతో ప్రజలకు మమేకమై, బదిలీపై ఎక్కడ వెళ్ళినా ప్రజలకు సేవచేసి, ఎక్కడ పనిచేసిన మంచి పేరు తెచ్చుకొవాలనీ, ప్రజల శ్రేయస్సు కోసం పని చేయాలని సర్పంచ్ కలావతి గ్రామస్తులు ఆదివారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ గోపీనాథ్,సచివాలయ సిబ్బంది వార్డ్ నెంబర్ రోస్య , నాగేష్, రామ్మూర్తి, పంచాయతీ ప్రజలు పట్టాసి కొండలరావు, పాంగి కోగేశ్వరరావు , గుబాయి త్రినాథ్ స్వామి, మోహన్, భీమ,అప్పలరాజు వార్డు మెంబర్స్, గ్రామ పెద్దలు, ప్రజలు, పిసా కమిటీ, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ఉత్తరాంధ్రకు పెద్దపీట వేయడం



● ఉత్తరాంధ్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం.
● తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆరేటి మహేష్ బాబు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూలై 27** :ఉత్తరాంధ్రకు సరైన గుర్తింపు తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుంది.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వెనుకబడిన ఉత్తరాంధ్రకు పెద్దపీట వేయడం జరిగింది.మన్యం ప్రాంతంలో మారుమూల ప్రాంతాలలో కూడా రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించడం జరిగింది.ఉత్తరాంధ్రలో రాజకీ యంగా నాయకులకు సరియైన గుర్తింపునిచ్చి సముచిత స్థానం కల్పించడం జరిగింది.గత వైసిపి ప్రభుత్వ బానిస సంకెళ్ల నుంచి స్వేచ్ఛ ప్రజా పాలనకు బాటలు వేయడం జరిగింది.
విశాఖ కేంద్రంగా ఐ టి హబ్, మరెన్నో కొత్త పరిశ్రమలను ఆహ్వానించి ఉత్తరాంధ్ర యువత కు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభు త్వం ముందుకు సాగుతుంది.గత పాలకులు ఉత్తరాంధ్రను అభివృద్ధి కాకుండా, ఉత్తరాంధ్రలో ఉన్న వనరులను దోచుకొని ఉత్తరాంధ్రకు వైసిపి తీరని అన్యాయం చేసింది.ఉత్తరాంధ్రను తమ సొంత జాగీరుగా సాయి రెడ్డి, వైవి సుబ్బారెడ్డి వంటి సామంత రాజులను దిగుమతి చేసి ఉత్తరాంధ్ర నాయకులకు వైసీపీ చిన్న చూపు చూసింది.కానీ కూటమి ప్రభుత్వంలో అశోక్ గజపతిరాజు ని గోవా గవర్నర్ గా, రామ్మోహన్ నాయుడుని కేంద్ర మంత్రిగా, పల్లా శ్రీనివాస్ ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉత్తరాం ధ్ర నాయకులకు సముచిత స్థానం కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ. గతంలో ఆంధ్ర యూనివర్సిటీ కి బానిసత్వం చేయడానికి పాద సేవకు వచ్చిన వైసిపి నాయకులు నేటి ప్రజా ప్రభుత్వంలో స్వేచ్ఛగా సమస్యలపై చర్చించేం దుకు వస్తున్నారు.రానున్న కాలంలో ఉత్తరాం ధ్రకు అన్ని విధాలుగా కూటమి ప్రభుత్వంలో న్యాయం జరుగుతుంది.ఉత్తరాంధ్ర పై వైసీపీ ది సవతి తల్లి ప్రేమ అయి తే, కూటమి పార్టీలు కన్నతల్లిలా ఆదరిస్తున్నాయి.ఉత్తరాంధ్రలో గతంలో హుదూద్,తిత్లి వంటి తుఫానులతో అతలాకుతలమైతే చంద్రబాబు గారు ఎంతో పట్టుదలతో ఒక రూపం తీసుకుని వచ్చారు. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్, విశాఖ మెట్రో, కేంద్రీయ విద్యాసంస్థలు కోస్టల్ కారిడార్ వంటివి శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయి.
ఉత్తరాంధ్ర అభివృద్ధిపై ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది. చంద్రబాబు నాయకత్వంలో ఉత్తరాంధ్రను మరింత ముందుకు తీసుకుని వెళ్తాం.

## చింతపల్లి లో నృత్య కళాకారులకు ఐడెంటి కార్డులు పంపిణీ





**చింతపల్లి పెన్ పవర్ జూలై 27:-** అల్లూరి జిల్లా నృత్య కళాకారుల సంఘంఆధ్వర్యంలో జిల్లా కళాకారుల యూనియన్ సభ్యులందరూ సభ్యులందరూ ఈరోజు ఆదివారం నాడు చింతపల్లి మార్కెట్ యార్డ్ నందు కళాశాల అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాకారుల బృందం నాయకులు జిల్లా అధ్యక్షులు సీనియర్ కొరియోగ్రాఫర్ మాస్టర్ భరత్ పాల్గొని కుటుంబ సభ్యులతో మమేకమై కొన్ని ముఖ్యమైన విషయాలు మాట్లాడుతూ కుటుంబం కోసంమాట్లాడుతూ కుటుంబంలో అందరూ కూడా కలిసిమెలిసి మమేకమై యూనియన్ నిర్ణయాన్ని కట్టుబాటుతో ఉండాలని లేనియెడల యూనియన్ కుటుంబ సభ్యులు అటువంటి వారిపై సభ్యులు తగు చర్యలు తీసుకోబడతాయని, అలాగే ముఖ్యంగా అల్లూరి జిల్లా కళాకారుల యూనియన్ సభ్యుల యొక్క ముఖ్య సభ్యుల యొక్క నిర్ణయాలు తీసుకోకుండా మన వాళ్ళ ఇతర ప్రదేశాల నుంచి వచ్చి ప్రోగ్రామ్స్ చేసిన వాళ్లకు వాళ్లపై తగు చర్యలు తీసుకోబడునని సమావేశ యొక్క సమావేశంలో తీర్మానం చేయడం జరిగింది అంతేకాకుండా అన్నిటికంట ముఖ్యంగాఅల్లూరి జిల్లాలో ఉన్న ప్రతి కళాకారుల కుటుంబ సభ్యులకు రెండు లక్షల ఇన్సూరెన్స్ కళాకారుల ప్రతి ఒక్క కుటుంబ సభ్యుల సహకారాలతో ప్రతి ఒక్క కళాకారులకి రెండు లక్షలు హెల్త్ ఇన్సూరెన్స్ ఇచ్చుటకు నిర్ణయించడం జరిగింది అలాగే గౌరవ అధ్యక్షులు భారత్ చేతుల మీదుగా ఐడి కార్డులు డిస్ట్రిబ్యూషన్ జరిగింది యొక్క కార్యక్రమంలో గౌరవ ప్రెసిడెంట్ అశ్విన్ వైస్ ప్రెసిడెంట్ రాము వర్కింగ్ ప్రెసిడెంట్ మోరి రవి కుటుంబ సభ్యులందరూ పాల్గొనడం జరిగింది

# పదిమంది పిఏసిఎస్ చైర్మన్ లకు ఘనంగాప్రమాణస్వీకారలు రాష్ట్ర హోం మంత్రి అనిత ఎంపీ సీఎం రమేష్ ల ఆధ్వర్యంలో



**పాయకరావుపేట,పెన్ పవర్, జూలై 28:** రాష్ట్ర హోమ్ మినిస్టర్ వంగలపూడి అనిత మరియు అనకాపల్లి పార్లమెంటు సభ్యులు ఎంపీ సీఎం రమేష్ ల ఆధ్వర్యంలో ఘనంగా పదిమంది పిఏసిఎస్ చైర్మన్ లకు సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు వారికి
10 మంది పిఏసిఎస్ చైర్మన్లకుశు భాకాంక్షలు తెలిపారు అదే విధంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు ఎన్నో ఇబ్బందులు పడ్డామని ఎన్డియే కూటమి ప్రభుత్వంలో కష్టపడిన వారికి నామినేటేడ్ పదవులు వచ్చాయన్నారు.పని చేసిన కార్యకర్తకు ఖచ్చితంగా గుర్తింపు ఉంటుంది.ఒకప్పుడు వ్యవసాయం అంటే రైతులకు కష్టంగా ఉండేది.
ఇప్పుడు ఎన్డియే ప్రభుత్వంలో రైతులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం.అతి తక్కువ వడ్డీలతో రైతులకు రుణాలు ఇస్తున్నాం.విత్తనాలు,ఎరువులు కూడా రైతులకు పంపిణీ చేస్తున్నాం.ఆర్గానిక్ వ్యవసాయం చేసే రైతుల సంఖ్య కూడా పెరుగుతుంది.రాజకీయాల్లో యువతకు అధిక ప్రాదాన్యత ఇస్తున్నాం.సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారు.గత ప్రభుత్వంలో పాయకరావుపేట నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదు.2029 నాటికి పాయకరావుపేటలో స్టీల్ ప్లాంట్ రన్నింగ్ లోకి వస్తుంది.పెద్ద సంఖ్యలో ఉద్యోగావకాశాలు రానున్నాయి.ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తున్నాం.సీఎం చంద్రబాబు పెట్టుబడులు కోసం సింగపూర్ వెళ్ళారు.సీఎం చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతో కష్టపడతున్నారు.ఇప్పుడు ఎవ్వరిని అక్రమంగా అరెస్ట్ లు చేయడం లేదు.చంద్రబాబు పర్యటిస్తే,పరదాలు కట్టడం లేదు.ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నామని చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## కూటమి సమన్వయ కమిటీల ఏర్పాటు అవసరం

మధుకర్‌జి కి బోండ్ల చిరంజీవి వినతి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 27:** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా కూటమి సమన్వయ కమిటీల ఏర్పాటు అవసరమని బీజేపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మధుకర్ జీకి బీజేపీ నేత బోండ్ల చిరంజీవి విజ్ఞప్తి చేశారు.ఆయన మధుకర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని ఈ మేరకు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ, "మా రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ సూచించినట్టుగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమిగా పోటీ చేయాలని బీజేపీ సిద్ధంగా ఉంది. గత ఎన్నికల్లో మేము పోటీ చేసిన ఎంపిటిసి, జడ్పీటీసీ, సర్పంచ్ స్థానాలను మళ్లీ కోరే ఆలోచన ఉన్నప్పటికీ, కూటమి వ్యూహంలో భాగంగా కొన్ని స్థానాల్లో సమన్వయం అవసరం అవుతుంది," అని అన్నారు."ప్రస్తుతం గిరిజన గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో 60 శాతం అభివృద్ధి జరుగుతోంది. రాష్ట్ర పథకాలతో 40 శాతం అభివృద్ధి చోటు చేసుకుంటోంది. అయినప్పటికీ స్థానిక సంస్థలపై అధికారం లేకపోవడం వల్ల అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు పూర్తిగా చేరడం లేదు. అందువల్ల స్థానిక స్థాయిలో కూడా అధికార మార్పు అవసరం. కూటమిగా గెలిచి స్థానిక సంస్థల్లో అధికారంలోకి రావాలంటే సమన్వయ కమిటీల ఏర్పాటు అత్యంత అవసరం," అని ఆయన తెలిపారు."ఈ విషయాలను పార్టీ రాష్ట్ర నాయకత్వానికి తెలిపాను. సమన్వయంతో కూడిన వ్యవస్థ ఏర్పాటయితే కూటమికి విజయావకాశాలు మెరుగవుతాయని నా అభిప్రాయం," అని చిరంజీవి పేర్కొన్నారు.ద

# గిరిజన రైతులకు సకాలంలో విత్తనాలు అందించాలి

జిల్లా పరిషత్తు సమావేశంలో జడ్పిటిసి పోతురాజు బాలయ్య





**చింతపల్లి పెన్ పవర్ జూలై 27:-** విశాఖపట్నంలో జరిగిన ఉమ్మడి జిల్లా జిల్లా పరిషత్ మూడవ స్థాయి సంఘం అయిన వ్యవసాయ స్థాయి సంఘం సమావేశం లో గిరిజన రైతుల సమస్యల పై గళం విప్పిన చింతపల్లి జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య ముఖ్యం గా గిరిజన ప్రాంతాల్లో గిరిజనులు వ్యవసాయం మీదనే ఆధారపడిన జీవనం సాగిస్తున్నారు.ప్రభుత్వం నుండి వచ్చే రాయితీ విత్తనాలు ఎరువులు అరకొరగా రావడం వలన రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.ఈ సంవత్సరం వరి విత్తనాలు అరకొరగా రావడం వలన రైతులు చాలా ఇబ్బందులు పడ్డారు.దీనిని దృష్టిలో ఉంచుకుని జిల్లా అధికారులు రాజమా విత్తనాలు పూర్తి స్థాయిలో రైతులందరికీ అందేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈసందర్భం గా ఆయన అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యవసాయ అధికారికి వినతిపత్రం అందజేస్తూ చింతపల్లి, గూడెం కొత్తవీధీ మండలాల లో రాజమా పండించే విస్తీర్ణం ఎక్కువగా ఉందనీ దానికి సరిపడా విత్తనాలు అందక రైతులు చాలా నష్ట పోతున్నారు అని అన్నారు.ఈ సంవత్సరం అయినా గతంలో పంపిణీ చేసిన విత్తనాల కంటే ఎక్కువ విత్తనాలు సరఫరా కు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.దీనిపై ఆయన సానుకూలంగా స్పందించి రైతులు లందరికీ రాజ్మా విత్తనాలు అందిస్తామని హామీ ఇచ్చారు.నాణ్యమైనా విత్తనాలు సరఫరా చేసి రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చూడాలని అన్నారు.మినుములు,పెసలు ఉలవ విత్తనాలు కూడా రాయితీ పై అందించాలని కోరారు.అలాగే మొక్కలు నాటడానికి గిరిజన రైతులు ఆసక్తి చూపుతున్నారు.దానికి అనుగునంగా ఉద్యాన శాఖ అధికారులు ఫారెస్టు అధికారులు మొక్కలు సరఫరా చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ఈ సంవత్సరం ఫారెస్ట్ అధికారులు పెంచిన నర్సరీలలో మొక్కలు హాట్ కేక్ లా ఎగిరి పోయాయి అన్నారు.దీనిబట్టి మొక్కలు పెంచడానికి రైతులు ఎంత ఆసక్తిగా ఉన్నారనడాని ఇదే నిదర్శనం అన్నారు.అధికారులు ఇప్పటి నుండే తగు ప్రణాళికలు తయారు చేసుకొనీ వచ్చే సంవత్సరం లో పెద్ద ఎత్తున మొక్కలు సరఫరా కు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.దీనివలన అడవులు పెరిగి పర్యావరణం కాపాడగలిగినవారమైతామనీ అన్నారు.ఈసమావేశంలో మూడవ స్థాయి సంఘం అధ్యక్షుడు గిరిబాబు, సభ్యులు దొండా రాంబాబు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జె రాళ్లగడ్డ గ్రామంలో భారీ వర్షానికి కూలిన ఇల్లు గోడ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 27:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలంలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షలకు జర్రెల పంచాయతీ పరిధిలోని జే.రాళ్లగడ్డ గ్రామంలో లోత బాలయ్య అనే గిరిజనుడికి చెందిన రేకుల ఇల్లు గోడ ఆదివారం సాయంత్రం కూలిపోయింది.ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదని స్థానికలు తెలిపారు. ఆశ్రయం కోల్పోయిన తమ కుటుంబాన్ని ప్రభుత్వ అధికారులే గుర్తించి ఆదుకోవాలని బాధితుడు బాలయ్య కోరుతున్నారు.

# వాల్ మార్ట్ లో సామూహిక కత్తిపోట్లు... అసలేం జరిగింది?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇటీవల కాలంలో సామాన్య ప్రజలపై తుపాకులతో కాల్పులు జరపడాలు, రద్దీగా ఉన్న ప్రాంతంలోకి కారుతో దూసుకుపోవడాలు, కత్తులతో దాడి చేయడాలు వంటి (సైకో) ఘటనలు ఎక్కువగా తెరపైకి వస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సమయంలో... తాజాగా అమెరికాలోని వాల్ మార్ట్ స్టోర్ లో కత్తిపోట్లు ఘటన తీవ్ర కలకలం రేపింది.

అవును... అమెరికాలో కత్తిపోట్ల ఘటన తీవ్ర కలకలం రేపింది. ఇందులో భాగంగా... మిచిగాన్ ట్రావర్స్ సిటీలోని వాల్ మార్ట్ స్టోర్ లో శనివారం రాత్రి ఓ దుండగుడు కత్తితో బీభత్స సృష్టించాడు. ఈ క్రమంలో కత్తి చేతపట్టి జనాలపై విరుచుకుపడ్డారు. ఈ ఘటనలో సుమారు 11 మంది గాయపడగా... బాధితుల్లో ఆరుగురు పరిస్థితి విషమంగా ఉందని అధికారులు వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించి సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అనంతరం.. నిందితుడిని అందుపులోకి తీసుకున్నారు. మరోవైపు.. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దీనికి సంబంధించిన వీడియోలు నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. ఈ సందర్భంగా స్పందించిన ప్రత్యక్ష సాక్షులు.. ఇది నిజంగా అత్యంత భయంకరంగా ఉందని.. ఈ దాడిలో నిందితుడు మడతపెట్టే తరహాలో ఉన్న కత్తిని వాడినట్లు కనిపించిందని చెబుతున్నారు. ఈ సందర్భంగా స్పందించిన గవర్నర్ గ్రెట్చెన్ విట్మెర్... ఈ క్రూరమైన హింసతో బాధపడుతున్న బాధితులకు అండగా తాము ఉన్నామని తెలిపారు! ఇదే క్రమంలో స్పందించిన ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్.బీ.ఐ) డిప్యూటీ డైరెక్టర్ డాన్ బొంగినో ఈ దాడుల ప్రమేయాన్ని ధృవీకరించారు. ఈ సందర్భంగా.. వాల్మార్ట్ లో జరిగిన దాడుల దర్యాప్తులో గ్రాండ్ ట్రావర్స్ కౌంటీ షెరీఫ్ కార్యాలయానికి అవసరమైన మద్దతును అందించడానికి ఎఫ్.బీ.ఐ. సిబ్బంది ప్రతిస్పందిస్తున్నారని తెలిపారు.

# వైఎస్ జగన్ ఆ పని ఎందుకు చేస్తారు? రాజకీయం ఆయనకు తెలియదా?




**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ కీలక నిర్ణయం తీసుకోబోతున్నట్లు పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. లిక్కర్ స్కామ్ కేసులో వరసగా అరెస్ట్ లు జరుగుతుండటంతో పాటు తనకు అత్యంత ఆప్తులైన వారిని జైల్లోకి పంపుతుండటంతో వైఎస్ జగన్ ముఖ్యమైన నిర్ణయం వైపుగా అడుగులు వేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఇప్పటికే లిక్కర్ స్కామ్ కేసులో పన్నెండు మంది అరెస్టయ్యారు. అందులో తన కార్యాలయంలో పనిచేసిన ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డితో పాటు తనకు అత్యంత ఆప్తులైన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అరెస్ట్ కావడంతో మనస్తాపం చెందిన వైఎస్ జగన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సోషల్ మీడియాలో పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది.

**ఢిల్లీకి వెళతారంటూ...**

అందులో ఒక ప్రచారానికి వస్తే త్వరలోనే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఢిల్లీకి వెళ్లి బీజేపీ నేతలను కలసి ఏపీ లిక్కర్ స్కామ్ విషయంపై చర్చిస్తారంటున్నారు. 2014 నుంచి 2019 వరకూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఎక్సైజ్ శాఖకు మద్యం అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయాన్ని, తాను అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో 2019 నుంచి 2024 వరకూ వచ్చిన ఎక్సైజ్ ఆదాయంపై బీజేపీ నేతలకు వివరించే అవకాశముందని ప్రచారం జరుగుతుంది. అయితే జగన్ ఇప్పట్లో ఢిల్లీ వెళ్లే అవకాశాలు లేవని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఢిల్లీకి వెళ్లి ఎవరినీ కలిసే ఉద్దేశ్యం లేదని, మద్యం కేసును న్యాయపరంగానే ఎదుర్కొనేందుకు జగన్ సిద్ధమవుతున్నారని అంటున్నారు.

**రాజీనామాలు కూడా...**

దీంతో పాటు మరో ముఖ్యమైన ప్రచారం జరుగుతుంది. వైసీపీ నేతలపై అక్రమ కేసులు, అరెస్ట్ లకు నిరసనగా వైసీపీ శాసనసభ్యులందరితోనూ రాజీనామా చేయిస్తారన్న ప్రచారం జరుగుతుంది. తనతో పాటు గత ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యేలందరి చేత రాజీనామా చేయించాలన్న నిర్ణయానికి వచ్చినట్లు సోషల్ మీడియాలో పెద్దయెత్తున కథనాలు వెలువడుతున్నాయి. అయితే గతంలో మాదిరిగా ఇప్పుడు రాజీనామాల అస్త్రాల ప్రయోగం జగన్ చేయరన్నది పార్టీ వర్గాల నుంచి వినిపిస్తున్న మాట. గెలిచిన నియోజకవర్గాల నుంచి రాజీనామాలు చేసి తిరిగి ఉప ఎన్నికల్లో పోటీ చేయడం అంటే ప్రజలలో ఒకరకమైన వ్యతిరేక భావన ఏర్పడుతుందని భావిస్తున్నారు.

**ఇప్పుడు వర్క్ అవుట్ కాదని...**

నాడు సెంటిమెంట్ కారణంగా రాజీనామాలు చేస్తే వర్కవుట్ అయ్యాయి. కానీ ఇప్పుడు అరెస్ట్ లను సాకుగా చూపి రాజీనామాలు చేయించినంత మాత్రాన జరిగేదేమీ లేదన్న విషయం జగన్ కు తెలియంది కాదు. ఉప ఎన్నికల్లో ఈసారి గెలుపు కూడా కష్టమే అవుతుంది. సెంటిమెంట్ లేకపోగా, సానుభూతి రాకపోగా అసలుకే ఎసరు వచ్చి ప్రస్తుతం పార్టీకి ఉన్న హైప్ కూడా పోతుందని ఆయన గట్టిగా భావిస్తున్నారు. అందుకే కేసులకు భయపడి ఢిల్లీ పెద్దల వద్దకు వెళ్లి సాగిలపడటం, అలాగే ఉన్న ఎమ్మెల్యేల చేత రాజీనామాలు చేయించడం జరగదని వైసీపీకి చెందిన సీనియర్ నేత ఒకరు చెప్పారు. అవన్నీ ప్రచారం మాత్రమేనని, వాస్తవానికి దూరంగా అటువంటి విశ్లేషణలు ఉన్నాయని చెబుతున్నారు.

# కేటీఆర్ చర్చకు రావాలి.. ప్లేస్ డిసైడ్ చేస్తా: బండి



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీకి చెందిన బీజేపీ ఎంపీ సీఎం రమేష్ వర్సెస్ తెలంగాణకు చెందిన బీఆర్ ఎస్ నాయకుడు కేటీఆర్ మధ్య మాటల యుద్ధ జరుగుతున్న విషయం తెలిసిందే. తెలంగాణలో అక్రమంగా కాంట్రాక్టులు దక్కించుకున్నారని.. సీఎం రేవంత్ రెడ్డికి రూ.10 వేల కోట్ల అప్పు ఇప్పించారని.. దీనిలో కుంభకోణం చోటు చేసుకుందని కేటీఆర్ విమర్శించారు. దీనికిప్రతిగా సీఎం రమేష్.. నిప్పులు చెరిగారు. కేటీఆర్‌కు మతి భ్రమించిందన్నారు. ఆయన వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడుతున్నారని అన్నారు.

దేనికైనా చర్చకు సిద్ధమేనని చెప్పారు. బీఆర్ ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేస్తానని కేటీఆర్ తన వద్దకు వచ్చారని ఈసందర్భంగా సీఎం రమేష్ బాంబు పేల్చారు. కవితను జైలు నుంచి విడుదల చేయిస్తే.. ఈడీ, సీబీఐ దాడులు జరగకుండా చూస్తే.. బీఆర్ ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేస్తామని కేటీఆర్ తనకు చెప్పారన్నారు. దీనిపై చర్చకు రావాలని అన్నారు. ఇదే విషయంపై కేటీఆర్ కూడా.. స్పందించారు. చర్చకు తాను కూడా రెడీనేనని చెప్పారు. అయితే..ఈ చర్చకు సీఎం రేవంత్ రెడ్డి, రమేష్‌లు ఇద్దరూ కలిసి రావాలని అన్నారు. ఇలా ఇద్దరు నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతున్న సమయంలో కేంద్ర మంత్రి, బీజేపీ కీలక నాయకుడు బండి సంజయ్ ఎంట్రీ ఇచ్చారు. రమేష్ చెప్పింది.. నూటికి రెండు వందల పాళ్లు వాస్తవమేన న్నారు. బీఆర్ ఎస్ దగుల్బాజీ రాజకీయాలు చేస్తోందని విరుచుకుపడ్డారు. బీజేపీలో విలీనం చేస్తామని ఎప్పటి నుంచో చెబుతున్నారని.. ఈ విషయాన్ని కవిత కూడా చెప్పిన విషయం గుర్తులేదా? అని కేటీఆర్ ను ప్రశ్నించారు. ఈ క్రమంలో సీఎం రమేష్–కేటీఆర్ చర్చకు రావాలని.. సమయం చెబితే.. వేదికను తానే ఏర్పాటు చేస్తానని బండి సంచలన ప్రకటన చేశారు. రమేష్ చేసిన వ్యాఖ్యలకు కేటీఆర్ సమాధానం చెప్పాలన్నారు. కాళేశ్వరంలో ఎవరెవరికి కాంట్రాక్టులు ఇచ్చారో.. ఎలా ఇచ్చారో.. కూడా చెప్పాలని నిలదీశారు. బీఆర్ ఎస్ కుటుంబ పార్టీ అని.. దానిని బీజేపీలో విలీనం చేసుకునే ప్రసక్తే లేదన్నారు. అయితే.. దీనిపై కూడా కేటీఆర్ చర్చకు రావాల్సి ఉంటుందన్నారు. లేకపోతే.. రమేష్ చెప్పింది నిజమని ఒప్పుకొన్నట్టేనని బండి వ్యాఖ్యానించారు.

# వైసీపీ పీఏసీ మీట్...బిగ్ డెసిషన్ ?



**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్ అత్యంత కీలకమైన సమావేశాన్ని ఈ నెల 29న తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తున్నారు. పార్టీకి అతి ముఖ్యమైనదిగా ఉన్న పొలిటికల్ అఫైర్స్ కమిటీ మీటింగ్ ని ఆ రోజు ఏర్పాటు చేశారు. ఈ సమావేశం మీద ఇపుడు అందరి చూపూ ఉంది. వైసీపీకి చెందిన సీనియర్లు అంతా ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. ఈ సమావేశం అజెండా చూస్తే చాలానే ఉంది అని అంటున్నారు.

**వరుస భేటీలు :**

వైసీపీ ఈ మధ్యనే పొలిటికల్ అఫైర్స్ కమిటీని పునర్ వ్యవస్థీకరించింది. అందులో చాలా మంది సీనియర్లు గతంలో ఉండేవారు. ఇపుడు వారి ప్లేస్ లో కొత్త వారిని చోటు ఇచ్చింది. అంతే కాదు ప్రతీ జిల్లా నుంచి కనీసం ఇద్దరికి అయినా చాన్స్ ఇచ్చింది. దాంతో పీఏసీ అంటే పార్టీలో అతి ముఖ్య నాయకుల సమాహారంగా మారింది. ఇక పీఏసీ మొదటి మీటింగ్ ని వైసీపీ ఆ మధ్యనే నిర్వహించింది. ఇపుడు మరో సమావేశం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది అని వార్తలు వస్తున్నాయి. నిజానికి వైసీపీ గతంలో కూడా పీఏసీని ఏర్పాటు చేసింది కానీ మీటింగ్స్ అయితే పెద్దగా ఉండేవి కావు. ఇపుడు మాత్రం వరస భేటీలు నిర్వహిస్తున్నారు.

**మ్యాటరేంటి అంటే :**

దాంతో ఈసారి సమావేశం మ్యాటర్ సీరియస్ గానే ఉంటుందని అంటున్నారు. ఏపీలో అధికార కూటమి వైసీపీని పెద్ద ఎత్తున టార్గెట్ చేస్తోంది. ఆ పార్టీ కీలక నాయకులు అందరి మీద కేసులు పడ్డాయి అంతే కాదు చాలా మంది అరెస్టు అయి జైలు జీవితాన్ని అనుభవిస్తున్నారు. ఇపుడు ఏపీలో హాట్ టాపిక్ గా లిక్కర్ స్కాం ఉంది. అది కాస్తా ఎంపీ మిధున్ రెడ్డి అరెస్ట్ దాకా వెళ్ళింది. దాంతో ఇక లిక్కర్ స్కాం లో జగన్ మీద కూడా కేసులు పెడతారు అని ప్రచారం పెద్ద ఎత్తున సాగుతోంది. దాంతో ఈ కీలక సమావేశం అజెండా దాని గురించేనా అన్న చర్చ ఉంది.

**పార్టీని రెడీ చేస్తున్నారా :**

ఒకవేళ జగన్ అరెస్టు అయితే పార్టీ ఎలాంటి స్టెప్ తీసుకోవాలన్న దాని మీద చర్చిస్తారు అని అంటున్నారు. అంతే కాదు వైసీపీ ఉద్యమ పంథా మీద కూడా చర్చ సాగుతోంది అని చెబుతున్నారు. వైసీపీ అధినాయకత్వం మీదనే గురి పెట్టి లిక్కర్ స్కాం ని కదిలించారు అని వైసీపీ ఎప్పటి నుంచో ఆరోపిస్తూ వస్తోంది. గతంలో వైసీపీ అధినేత అరెస్టు అని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. మే నెల నాలుగో వారంలోనే అరెస్టు ఉంటుందని అనుకున్నారు. కానీ అపుడు ఎందుకో ఆగింది. ఇపుడు మాత్రం జరిగి తీరుతుంది అని కూటమి నేతలు చెబుతున్నారు. దాంతో ఈ సమావేశంలో పార్టీ యాక్షన్ ప్లాన్ ని రెడీ చేస్తుంది అని అంటున్నారు.

**పీఏసీకే ముఖ్య బాధ్యతలు :**

పీఏసీ ఇక మీదట వైసీపీలో కీలకం కాబోతోంది అని అంటున్నారు. జగన్ కనుక జైలుకు వెళ్ళే పరిస్థితి కనుక వస్తే వైసీపీని నడిపించే బాధ్యత మొత్తం పీఏసీ మీదనే ఉంటుంది అని అంటున్నారు. ఏ ఒక్కరి మీదనో ఆధారపడకుండా ఏ ఒక్కరికో నాయకత్వం సారధ్యం అప్పగించకుండా అంతా కలసి పనిచేసేలా పీఏసీని సిద్ధం చేస్తారని అంటున్నారు. వైసీపీ నిరసనలు కానీ ఆందోళనలు అన్నీ కూడా రానున్న రోజులలో పీఏసీ చూస్తుందని కూడా అంటున్నారు. ఏది ఏమైనా ఏపీలో కీలక పరిణామాలు మరి కొద్ది రోజులలో చోటు చేసుకోబోతాయా అన్నది ఇపుడు అతి పెద్ద చర్చగా ఉంది.

# త్వరలో పోసాని కొత్త సినిమా.. భవిష్యత్తుపై క్లారిటీ..



**హైదరాబాద్ పెన్ పవర్:** అనుచిత వ్యాఖ్యల కేసులో జైలు పాలై బెయిలుపై విడుదల అయిన సినీ నటుడు పోసాని కృష్ణమురళి మళ్లీ చిత్ర రంగంలోకి ప్రవేశించాలని డిసైడ్ అయ్యారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా ప్రకటించారు. రాజకీయాలపై ఆసక్తితో చిత్ర పరిశ్రమ నుంచి వెళ్లిన ఆయన కూటమి ప్రభుత్వంలో కేసులను ఎదుర్కొని సుమారు రెండు నెలల పాటు జైలు జీవితం గడపాల్సివచ్చింది. జైలు నుంచి విడులైన తర్వాత రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించిన పోసాని మళ్లీ తన పూర్త రంగంలోకి ప్రవేశించాలని నిర్ణయించుకున్నారు.

**2009లో రాజకీయ రంగ ప్రవేశం**

రచయితగా సినీ రంగంలోకి ప్రవేశించిన పోసాని అనంతరం నటుడిగానూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అదేవిధంగా కొన్ని సినిమాలకు దర్శకత్వం వహించారు. ఈ క్రమంలోనే రాజకీయాలపై ఆసక్తి పెంచుకున్న పోసాని 2009లో ప్రజారాజ్యం తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అనంతరం వైసీపీ ఆవిర్భావంతో ఆ పార్టీలో చేరారు. గత ప్రభుత్వంలో ఏపీ ఫిలం డెవలప్మెంట్ బోర్డు చైర్మన్ గానూ వ్యవహరించారు. అయితే వైసీపీలో ఉండగా, పోసాని నోటి దురుసుతో మాట్లాడేవారని విమర్శలు ఎదుర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేశ్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను వ్యక్తిగతంగా దూషించడంతోపాటు వారి కుటుంబ సభ్యులపైనా అనుచిత వ్యాఖ్యలు చేశారని అనేక ఫిర్యాదులు ఎదుర్కొన్నారు. దీనిపై కేసులు నమోదు చేసిన పోలీసులు ఆయనను రిమాండుకు తరలించారు. ఈ ఎపిసోడ్ తర్వాత ఆయన మాట తీరు మారిందని చెబుతున్నారు. కేసులతో ఇబ్బందులు ఎదుర్కొన్న పోసాని.. రాజకీయాల్లో తనకు భవిష్యత్తు లేదని, కూటమి ప్రభుత్వాన్ని ఎదిరించే స్థాయి తనది కాదని గ్రహించి రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. దీంతో ఇప్పుడు మళ్లీ సినీ పరిశ్రమలోకి ఎంట్రీ ఇవ్వాలని ఆయన నిర్ణయించుకున్నట్లు చెబుతున్నారు.

**సొంతంగా సినిమా నిర్మాణం**

విలక్షణ నటనతో సినీ పరిశ్రమలో గుర్తింపు తెచ్చుకున్న పోసాని.. తనదైన మేనరిజంతో సినీ ప్రియుల మనసు దోచుకున్నారు. అయితే రాజకీయాల్లో వివాదాస్పద వైఖరి మూలంగా ఆయనకు సినీ అవకాశాలు బాగా తగ్గిపోయాయని చెబుతున్నారు. ప్రధానంగా ఏపీ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ తోపాటు నందమూరి వంశానికి చెందిన బాలయ్య కుటుంబంతోనూ పోసాని వివాదం పెట్టుకోవడంతో ఆయనకు సినీ అవకాశాలు దూరమయ్యాయని అంటున్నారు. పోసాని వైసీపీలో పనిచేయకముందు ఆయనతో పవన్, బాలయ్య కూడా పనిచేశారు. కానీ, పోసాని వైసీపీలో యాక్టివ్ అయిన తర్వాత, నోటికొచ్చినట్లు మాట్లాడటంతో అగ్ర నటులతోపాటు పెద్ద బ్యానర్లతో గ్యాప్ వచ్చిందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో సినిమాలు లేకపోవడంతో ఫుల్ టైమ్ పొలిటీషియన్ గా మారిపోవాలని అనుకున్నారు. కానీ, అంతా రివర్స్ అవడంతో ఇప్పుడు మళ్లీ సినిమాలు తీయాలని భావిస్తున్నారు. అయితే ఆయన సినిమాకు పెట్టుబడి పెట్టేందుకు నిర్మాతలు ఎవరూ ముందుకు రాకపోవడంతో తానే సొంతంగా నిర్మించుకోవాలని డిసైడ్ అయినట్లు చెబుతున్నారు.

**కథ సిద్ధం**

సినీ రంగంలోకి పునః ప్రవేశించాలని పోసాని నిర్ణయించుకోవడంతోపాటు సినిమా నిర్మాణానికి ఓ కథ సిద్ధం చేసుకున్నట్లు ఆయన స్వయంగా ప్రకటించారు. తాను తాజాగా రెడీ చేసిన కథ తన గత సినిమాలు అన్నింటిలోకెల్లా ఉత్తమంగా ఉంటుందని ఆయన ఓ మీడియా చానలుతో మాట్లాడుతూ వెల్లడించారు. ఇప్పటివరకు దాదాపు 150 సినిమాలకు రచయితగా పనిచేసిన పోసాని వందల సినిమాల్లో నటించారు. ప్రధానంగా శివరాయుడు, పెదరాయుడు, మా అన్నయ్య వంటి చిత్రాలకు ఆయన కథ అందించినట్లు చెబుతున్నారు. తాజాగా సిద్ధం చేసిన కథ.. వాటిని మించినట్లు ఉంటుందని ఆయన చెప్పడంతో ఉత్కంఠ నెలకొంది.

**అంతా కొత్తవారే..**

ఇక పోసాని నిర్మిస్తున్న సినిమాకు టైటిల్ ఖరారు చేశారు. అరుణా రెడ్డి.. ఆపరేషన్ అరుణా రెడ్డి అన్న టైటిల్ ను పరిశీలిస్తున్నారు. ఏదైనా సరే అరుణా రెడ్డి అన్న టైటిల్ ఖరారు చేసినట్లు తెలుస్తోంది. తన సినిమాకు అరుణారెడ్డి అన్న టైటిల్ పెట్టాలని ఆలోచిస్తున్నట్లు పోసాని కూడా చెప్పారు. ఈ సినిమాలో కథా నాయకుడు, ప్రతి నాయకుడు పాత్రలను తానే పోషిస్తున్నట్లు పోసాని వెల్లడించారు. అదేసమయంలో మిగిలిన పాత్రలకు కొత్తవారికి అవకాశం ఇస్తున్నట్లు ప్రకటించారు. దీనికి సంబంధించి త్వరలోనే ఆడిషన్స్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రాజస్థాన్ లో సినిమా చిత్రీకరణకు ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు చెబుతున్నారు. అయితే అరుణా రెడ్డి కథ ఎలా ఉంటుందనే ఆసక్తి నెలకొంది. తన జైలు జీవితానికి దారి తీసిన కారణాలు లేదా తాను తప్పు చేయకపోయినా జైలుకు వెళ్లాల్సివచ్చిందనే విషయాలను ఇందులో ఆయన ప్రస్తావిస్తారా? లేక రాజకీయాలకు సంబంధం లేని కథతోనే సినిమా చిత్రీకరిస్తారా? అన్నది చూడాల్సివుంది.

# మిథున్‌రెడ్డి లైట్ తీసుకున్నారా.. ఏం జరిగింది..?



**హైదరాబాద్ పెన్ పవర్:** సహజంగా ఒక అరెస్టు నాయకులను తీవ్రంగా కుదిపేస్తుంది. నాయకులు సైతం అంతర్మథనంతో ఇబ్బం ది పడతారు. పైకి అక్రమ కేసు అన్నా.. సక్రమ కేసు అన్నా కూడా.. నాయకులు జైలుకు వెళ్లడం అనేది హనీమూన్ అయితే కాదు. వారికి సంబంధించిన ప్రభావం నియోజకవర్గంపై ఖచ్చితంగా పడుతుంది. దీం తో నాయకులు అంతర్మథనంలో కూరుకుపోతారు. అయితే.తాజాగా మద్యం కుంభకోణంలో అరెస్టయిన వైసీపీ నాయకుడు ఎంపీ మిథున్ రెడ్డికి మాత్రం ఈ తరహా అంతర్మథనం ఎక్కడా కనిపించడం లేదు.

పైగా.. ఆయన జైల్లో హ్యాపీగా ఉన్నారంటూ.. స్వయంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చెప్పడం గమనార్హం. అంటే.. మద్యం కేసును మిథున్ రెడ్డి లైట్ తీసుకున్నట్టు తెలుస్తోంది. పెద్దగా సీరియస్‌గా దీనిని భావించ డం లేదు. మరి దీనికి కారణం ఏంటి? అంటే.. రెండురకాల వాదనలు వినిపిస్తున్నాయి. 1) తనకు ఈ కేసులో ఏమీ కాదన్న ధీమా: ఎందుకంటే.. మద్యం కుంభకోణం.. జరిగి ఉంటే..(జరిగిందని సిట్ చెబుతోం ది).. ఖచ్చితంగా దీనివెనుక ఉన్న పెద్దలు కూడా బయటకు వస్తారు. అలాంటప్పుడు.. తనకు జరిగే నష్టం ఏం ఉంటుందన్న కోణంలో మిథున్ రెడ్డి ఉన్నారు.

2) తనను అన్యాయం అరెస్టు చేసి.. జైల్లో పెట్టారన్న భావన: ఈ భావన సహజంగానే జైలుకు వెళ్లిన నాయ కులకు ఉంటుంది. తమను అక్రమంగా అరెస్టు చేశారని.. అన్యాయంగా జైలుకు తరలించారని వారు చెబు తారు. అంతేకాదు.. ఇది ముమ్మందు తమకు సెంటిమెంటుగా కూడా ఉపయోగపడుతుందని వారు భావి స్తారు. ఇదే తరహాలో మిథున్ రెడ్డి కూడా ఆలోచన చేస్తున్నారన్న వాదన ఉంది. అందుకే.. ఆయన ప్రస్తు త పరిణామాలను లైట్ తీసుకున్నారని తెలుస్తోంది. అయితే..ఈ కేసును మరింత వేగంగా విచారించేం దుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇదే జరిగితే.. మిథున్ రెడ్డి.. మరింత ఇరకాటంలో పడే అవకాశం ఉంటుంది. అలాగని.. ఇప్పటికిప్పుడు కేసులు తేలిపోతాయని కాదు. కానీ, మిథున్ రెడ్డిని రాజకీయంగా క్షేత్రస్థాయిలో ఇరకాటంలోకి నెట్టడం ద్వా రా.. సర్కారు వ్యూహాత్మకంగా అడుగులు వేయాలని నిర్ణయించుకుంటే.. మాత్రం అప్పుడు తిప్పలు తప్ప వు. అయినప్పటికీ.. తాను ఎంపీగా ఉన్నందున.. తనకు ఏమీ కాదన్న ధోరణిలోనే మిథున్ వ్యవహరిస్తున్నా రు. కానీ. ప్రస్తుతం మాత్రం పరిస్థితులు నర్మగర్భంగా ఉన్నా.. ముమ్మందు.. తీవ్ర మయ్యే పరిస్థితి నెలకొంటుందని అంటున్నారు పరిశీలకులు.

# బాబు సింగపూర్ లో...సీఎం గా స్టీరింగ్ తిప్పుతోంది ఆయనే !



**హైదరాబాద్ పెన్ పవర్:** టీడీపీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రస్తుతం సింగపూర్ పర్యటనలో ఉన్నారు. ఆయన ఈ నెల 26న సింగపూర్ పర్యటనకు వెళ్ళారు. ఈ నెల 31 దాకా ఆయన అక్కడే ఉంటారు. సింగపూర్ నుంచి పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకుని వచ్చేందుకు బాబు కంకణం కట్టుకున్నారు. అందులో సింహ భాగం అమరావతి రాజధాని కోసమే అన్నది కూడా ఉంది. మొత్తానికి బాబు సింగపూర్ లో ఉన్నారు.

**కీలక సమయంలో అక్కడే :**

చంద్రబాబు కీలక సమయంలో సింగపూర్ లో ఉన్నారు. ముఖ్యమంత్రితో పాటు ఐటీ శాఖ మంత్రి హెూదాలో నారా లోకేష్ కూడా వెళ్ళారు. అలాగే భారీ పరిశ్రమల మంత్రిగా ఉన్న టీజీ వెంకటేష్, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ సైతం ఈ బృందంలో ఉన్నారు. అంటే బాబు ముగ్గురు మంత్రులతో పాటు తన సింగపూర్ పర్యటనను కొనసాగిస్తున్నారు. ఇక మిగిలిన మంత్రులు ఎవరూ అంటే ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఉన్నారు. ఉప ముఖ్యమంత్రిగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉన్నారు. అలాగే సీనియర్ మంత్రులు కొందరు ఉన్నారు. అయితే ఎవరికీ పాలనా బాధ్యతలు అయితే అప్పగించలేదు. బాబు సింగపూర్ లో ఉంటూనే ఏపీ మీద ఒక కన్నేసి ఉంచారు.

**స్టీరింగ్ ఆయన వద్దనే :**

చంద్రబాబు వద్దనే స్టీరింగ్ ఉంది. ఆయన సింగపూర్ లో ఉన్నా కూడా టెక్నికల్ గా అన్నీ అందుబాటులో ఉన్న ప్రస్తుత తరుణంలో అక్కడ నుంచే ఆయన పాలన సాగిస్తునారు. ఈ నెలాఖరు వరకూ ముఖ్యమంత్రి రారు. అయినా సరే ఏపీలో ఎపుడేమి జరుగుతుంది బాబు అన్నీ తెలుసుకుంటున్నారు. ఆయన పూర్తిగా సమాచారం తెప్పించుకుంటూనే ఉన్నారు. దాంతో బాబు ఏపీలో లేరు అన్నది ఎవరికీ లేకుండా పోతోంది అని అంటున్నారు.

**గతంలో కూడా ఇదే తీరు :**

ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలో దావోస్ పర్యటనకు వెళ్ళారు. అది కూడా దాదాపుగా వారం రోజుల పాటు సాగింది. అపుడు సైతం ఆయన వెంట నారా లోకేష్ ఉన్నారు. అయినా ఏపీలో పాలన బాబు దావోస్ నుంచే సమీక్షిస్తూ వచ్చారు. అన్ని విషయాల మీద ఆయన అక్కడ నుంచి పర్యవేక్షిస్తూ వచ్చారు. దాంతో బాబు దావోస్ టూర్ సక్సెస్ ఫుల్ గా సాగింది. అదే సమయంలో ఏపీలో పాలన కూడా ఆయనే అన్నీ దూరం నుంచే చూసుకున్నారు.

**నారా లోకేష్ ఉంటే కనుక :**

అయితే నారా లోకేష్ కనుక ముఖ్యమంత్రితో పాటు విదేశీ పర్యటనకు వెళ్ళకపోయి ఉంటే కనుక కచ్చితంగా ఆయన పాలనాపరంగా మోనిటరింగ్ చేసేవారు అన్న మాట వినిపిస్తోంది. లోకేష్ టీడీపీలో బాబు తరువాత స్థానంలో ఉన్నారు. ఆ పార్టీకి భావి అధినేత, అలాగే భావి ముఖ్యమంత్రిగా కూడా ఉన్నారు. దాంతో లోకేష్ ఉంటే కనుక తప్పనిసరిగా పార్టీ వ్యవహారాలను అటు ప్రభుత్వ వ్యవహారాలను కూడా పర్యవేక్షించే అవకాశాలు ఉంటాయని అంటున్నారు.

**ఊహాగానాలకు చెక్ :**

బాబు సింగపూర్ టూర్ నేపథ్యంలో బాధ్యతలను ఎవరికైనా అప్పగిస్తారా అన్నది చాలా రోజులుగా చర్చగా సాగుతూ వచ్చింది. ఒక దశలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేరు కూడా వినిపించింది. ఆయన కొన్ని రోజుల పాటు అయినా బాధ్యతలు చూస్తారు అని పెద్ద ఎత్తున సోషల్ మీడియాలో ప్రచారం చేస్తూ వచ్చారు. ఎవరు అలా స్టార్ట్ చేసారో కానీ అది వైరల్ గా మారింది. అయితే ఇపుడు చూస్తే రిమోట్ బాబు వద్దనే ఉంది. ఆయన సింగపూర్ నుంచే మొత్తం ఆపరేట్ చేస్తున్నారు. సో బాబు విదేశీ పర్యటనలు ఇక ముందు కూడా చేసే సందర్భాలు ఉన్నాయి. ఇలా ఎపుడు పర్యటనకు చేసినా ఎవరికో బాధ్యతలు ఇచ్చే విధానం మాత్రం లేదని ఉండరాదని ఆ తరహా ఊహాగానాలకు మొదట్లోనే చెక్ పెట్టేశారు అని అంటున్నారు.

# సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసు.. ఎఫ్ఐఆర్ లో కీలక విషయాలు!




**హైదరాబాద్ పెన్ పవర్:** సికింద్రాబాద్ లోని యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ వ్యవహారం తీవ్ర సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఆ టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ లో అద్దె గర్భాల కోసం అక్రమంగా అండాలను, వీర్యాన్ని సేకరిస్తున్నట్టు దర్యాప్తులో తేలిందని.. అనుమతులు లేకుండానే ఇండియన్ స్పెర్మ్ టెక్ సంస్థను నిర్వహిస్తున్నట్టు పోలీసుల విచారణలో వెల్లడైందని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఎఫ్.ఐ.ఆర్ లో కీలక విషయాలు వెల్లడించారు! అవును... సంచలనం సృష్టించిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసు ఎఫ్ఐఆర్ లో పోలీసులు కీలక అంశాలు వెల్లడించారు. ఇందులో భాగంగా... ఐవీఎఫ్ కోసం డాక్టర్ నమ్రతను రాజస్థాన్ కు చెందిన దంపతులు గోవింద్ సింగ్, సోనియా గతేడాది ఆగస్టులో సంప్రదించారు. ఈ క్రమంలో టెస్టుల కోసం రూ.66 వేలు తీసుకున్న డాక్టర్... సరోగసీకి వెళ్లమని వాళ్లకు సూచించారు. దీనికోసం రూ.30 లక్షలు అవుతుందని చెప్పారు. ఈ సమయంలో... దంపతుల వీర్యం, అండం తీసుకొని సరోగసీ చేస్తామని తెలిపారు. దీనికోసం రూ.15లక్షల నగదు, మరో రూ.15లక్షలకు చెక్కు ఇవ్వాలని ఒప్పందం చేసుకున్నారు. ఈ క్రమంలో గతేడాది ఆగస్టులో రూ.5 లక్షలు నమ్రత ఖాతాకు రాజస్థాన్ దంపతులు బదిలీ చేశారు. దీంతో... సెప్టెంబర్ లో దంపతులను విశాఖకు పిలిపించి.. వారి నుంచి వీర్యం, అండం సేకరించారు. అనంతరం... సరోగసీ విజయవంతంగా ప్రారంభించామని చెప్పి.. మరికొంత నగదు నమ్రత తీసుకున్నారు. ఈ క్రమంలో ఈ ఏడాది మే నెలనాటికి మొత్తం నగదును దంపతులు చెల్లించారు. మరోవైపు సరోగసీకి అంగీకరించిన మహిళ భర్త రూ.3.5లక్షలు డిమాండ్ చేస్తున్నాడని చెప్పడంతో రూ.2.50లక్షలు ఈ దంపతులు చెల్లించారు.

ఆ డబ్బులు చెల్లించిన తర్వాత విశాఖపట్నంలోని డాక్టర్ కల్యాణి.. ఈ దంపతులకు బిడ్డను చూపించారు. ఈ సమయంలో... అగ్రిమెంట్ ప్రకారం బిడ్డకు డీఎన్ఏ పరీక్షలు చేయాలని కోరారు. అయితే తొలుత అందుకు అంగీకరించిన డాక్టర్ నమ్రత.. అనంతరం నిరాకరించారు. దీంతో.. బిడ్డకు ఢిల్లీలో డీఎన్ఏ పరీక్ష నిర్వహించగా.. ఆ బిడ్డ తమది కాదని దంపతులు గుర్తించారు.ఈ నేపథ్యంలో... ఈ శిశువును అసలైన తల్లిదండ్రులకు ఇవ్వాలని వారు తెలిపారు. ఈ క్రమంలో నమ్రత.. బాధితుల ఫోన్ నెంబర్ ను బ్లాక్ చేశారు. దీంతో సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ పై ఆ దంపతులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో డా.నమ్రత, సిబ్బందిపై పలు పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై పిల్లల అక్రమ విక్రయం కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని తెలుస్తోంది.

# హైదరాబాద్ టు అమెరికా లక్షల మంది ప్రయాణిస్తున్నారు కానీ...!



**హైదరాబాద్ పెన్ పవర్:** భారతదేశం నుండి అమెరికాకు అత్యధిక విమాన ట్రాఫిక్ ఉన్న నగరాల్లో హైదరాబాద్ మూడవ స్థానంలో ఉంది. ఈ విషయాన్ని అంతర్జాతీయ వాయు రవాణా సంఘం (ఐఏటీఏ) నుండి సేకరించిన డేటా స్పష్టం చేస్తుంది. ఈ క్రమంలో ఇక్కడ నుంచి వార్షిక విమాన ప్రయాణీకుల సంఖ్య 10 లక్షలకు పైగా ఉందని చెబుతున్నారు. అయినప్పటికీ అమెరికాకు హైదరాబాద్ నుంచి నేరుగా విమానాలు లేవు.

అవును... యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాకు వరుసగా విమానాలు నడుపుతున్న న్యూఢిల్లీ, ముంబై తర్వాత స్థానాల్లో హైదరాబాద్ ఉందని చెబుతున్నారు! ఇదే సమయంలో.. న్యూఢిల్లీ నుండి అమెరికాకు విమాన ట్రాఫిక్ లో కనీసం 40% రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఉన్నారని అంటున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి అమెరికాకు డైరెక్ట్ ఫ్లైట్స్ అవసరంపై చర్చకు తెరలేచిందని అంటున్నారు!

వాస్తవానికి కరోనా మహమ్మారికంటే ముందు హైదరాబాద్ కు చికాగోతో డైరెక్ట్ కనెక్టివిటీ ఉండేది! అయితే... అనంతరం పరిణామల నేపథ్యంలో ఎయిరిండియా ఈ నిర్ణయాన్ని వాయిదా వేసింది. ఆ సమయంలో 350 సీట్ల సామర్థ్యం గల విమానాల్లో వారానికి రెండుసార్లు 90% కంటే ఎక్కువ ఆక్యుపేషన్ ఉండేదని చెబుతున్నారు.ప్రధానంగా... ఇటీవలి సంవత్సరాలలో హైదరాబాద్ లో ఐటీ బూమ్ తో.. శాన్ ఫ్రాన్సిస్కో, బోస్టన్, ఇతర రంగాలకు విపరీతమైన డిమాండ్ ఉందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో.. ఎయిర్ లైన్ ఆపరేటర్లు దీనిని పరిగణనలోకి తీసుకోవాలని.. ఈ మార్గంలో విమానాలను అత్యవసరంగా ప్రారంభించడం గురించి ఆలోచించాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఐఏటీఏ డేటా ప్రకారం... 2019లో హైదరాబాద్ - యుఎస్ మధ్య 8.5 లక్షల మంది ప్రయాణించారు! అయితే కోవిడ్ మహమ్మారి కారణంగా తర్వాత కాలంలో ఈ సంఖ్య సుమారు 3 లక్షలకంటే తక్కువకు పడిపోయింది! అయితే... 2023-24 నాటికి ఆ సంఖ్య 10.2 లక్షలకు చేరుకుంది!ఈ నేపథ్యంలో విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపార ప్రయాణికులు, అమెరికాలో ఉన్న ఎన్నారైల కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువుల నుంచి ఈ సందర్భంగా... హైదరాబాద్ నుంచి అమెరికాకు డైరెక్ట్ ఫ్లైట్ డిమాండ్ పెరుగుతుందని అంటున్నారు. ఈ నిర్ణయం రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెబుతున్నారు. దీనివల్ల ప్రయాణ సమయము, ప్రయాస తగ్గుతాయని చెబుతున్నారు!

# యూకేతో డీల్ : ఇండియా దెబ్బ.. ట్రంప్ అబ్బా



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్-యూకే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడం ప్రపంచ దేశాలను ఆశ్చర్యపరిచింది. ఇది భారత ఆర్థిక వ్యవస్థకు, అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలకు ఒక కీలక పరిణామం. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వానికీ, బ్రిటన్ ప్రధాన మంత్రి స్టీవ్ స్టార్మర్ నేతృత్వంలోని యూకే ప్రభుత్వానికీ మధ్య జరుగుతున్న ఈ ఒప్పందం కేవలం వాణిజ్య బంధాలను పటిష్టం చేయడమే కాకుండా, అంతర్జాతీయ వేదికపై భారతదేశ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుంది.

**స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అంటే ఏమిటి?**

ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ అనేది రెండు దేశాల మధ్య వాణిజ్య అడ్డంకులను తగ్గించడానికి లేదా తొలగించడానికి ఉద్దేశించిన ఒక ఒప్పందం. దీని ద్వారా దిగుమతులపై కస్టమ్స్ డ్యూటీలు తగ్గిపోతాయి లేదా పూర్తిగా రద్దు అవుతాయి. ఇది సేవలు, టెక్నాలజీ, పెట్టుబడుల మార్పిడికి మార్కెట్లను తెరుస్తుంది, తద్వారా వ్యాపారాలకు సులభతరమైన వాతావరణం ఏర్పడుతుంది.

**ఇండియా-యూకే FTA ముఖ్యాంశాలు.. ప్రయోజనాలు**

ఈ FTA అనేక రంగాలలో భారతదేశానికి గణనీయమైన ప్రయోజనాలను చేకూర్చనుంది. ఔషధాలు, ఇంజినీరింగ్ గూడ్స్, వ్యవసాయ ఉత్పత్తులు, ఐటీ సేవలు, ఫిన్‌టెక్ వంటి కీలక రంగాలకు ఈ ఒప్పందం ద్వారా భారీ లాభాలు చేకూరతాయి. భారతీయ ఉత్పత్తులకు యూకే మార్కెట్‌లో మెరుగైన ప్రాప్యత లభిస్తుంది. భారతీయ విద్యార్థులకు, ఐటీ నిపుణులకు బ్రిటన్‌లో ఉద్యోగావకాశాలు సులభతరం కావొచ్చు. ఇది భారతదేశంలోని మానవ వనరులకు అంతర్జాతీయ అవకాశాలను విస్తరిస్తుంది. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలు (MSME\T) బ్రిటన్ మార్కెట్‌కి ప్రవేశించగలుగుతాయి. ఇది వారి వృద్ధికి, అంతర్జాతీయ విస్తరణకు తోడ్పడుతుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ ఇండియా వంటి భవిష్యత్ రంగాల్లో యూకే భాగస్వామ్యం పెరుగుతుంది. ఇది సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాల మార్పిడికి దోహదపడుతుంది.

**ట్రంప్ 'అమెరికా ఫస్ట్' విధానంతో పోలిక**

ఈ ఒప్పందం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'అమెరికా ఫస్ట్' నినాదంతో భారతంతో వ్యాపార ఒప్పందాలను పక్కన పెట్టిన నేపథ్యంలో మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. ట్రంప్ విధానం అనేక దేశాల మధ్య వాణిజ్య ఒప్పందాలను నిలిపివేసింది. అయితే, ప్రధాని మోడీ గ్లోబల్ ట్రేడ్ లీడర్‌గా ఎదగాలనే లక్ష్యంతో బ్రిటన్‌తో పాటు ఆస్ట్రేలియా, యూరప్ వంటి దేశాలతో వాణిజ్య ఒప్పందాలను వేగంగా అమలు చేస్తున్నారు. ఇది భారతదేశం అంతర్జాతీయ వాణిజ్యంలో మరింత క్రియాశీలక పాత్ర పోషించాలనే సంకల్పాన్ని ప్రతిబింబిస్తుంది.

**భవిష్యత్తు ప్రభావం:**

ఈ FTA భారతదేశ భవిష్యత్తుపై గణనీయమైన సానుకూల ప్రభావం చూపుతుంది. భారత స్థూల దేశీయోత్పత్తి పై సానుకూల ప్రభావం పడుతుంది. విదేశీ పెట్టుబడులు భారీగా పెరిగే అవకాశం ఉంది. కొత్త ఉద్యోగావకాశాలు, నైపుణ్య మార్పిడి అవకాశాలు పెరుగుతాయి. పలు భారతీయ స్టార్టప్‌లు యూకేలో బ్రాంచ్‌లు ఏర్పాటు చేయడానికి మార్గం సుగమమవుతుంది.

ఇండియా-యూకే FTAs ఒప్పందం ద్వారా భారత్ అంతర్జాతీయ వాణిజ్యంలో కీలక పాత్ర పోషించేందుకు సిద్ధమవుతోంది. ట్రంప్ తరహా దేశీయ ఆత్మకేంద్రీకరణ కాకుండా, మోడీ గ్లోబల్ వ్యాపారాన్ని మెరుగుపరచాలన్న లక్ష్యంతో ముందుకెళ్తున్నారు. ఈ ఒప్పందం విజయవంతమైతే, అమెరికా సహా ఇతర దేశాలు కూడా భారత్ వైపు మరింత ఆసక్తితో చూసే అవకాశం ఉంది, తద్వారా భారతదేశం ప్రపంచ వాణిజ్య పటంలో తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంటుంది.

# హరిద్వార్‌లో ఏం జరిగింది? ఆరుగురు మృతికి రీజనేంటి?



**హైదరాబాద్ పెన్ పవర్:** హరిద్వార్.. హిందులు అత్యంత పవిత్రంగా భావించే పుణ్యస్థలం. అలాంటి చోట ఆదివారం అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. తొక్కిసలాట జరిగి ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయారు. మరి దీనికి కారణం ఏంటి? లక్షలాదిగా భక్తులు ఎందుకు తరలి వచ్చారు? అనేది చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా పవిత్ర శ్రావణ మాస ఉత్సవాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఉత్తరాఖండ్ రాష్ట్రం హరిద్వార్ లో ఉన్న మానసాదేవి(అక్కడి వారు మన్సా దేవి అంటారు) ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు.శ్రావణ శుక్రవారం మాదిరిగానే.. ఉత్తరాది ప్రజలు శ్రావణ మాసంలో వచ్చే ఆదివారాలను.. సోమవారాలను పవిత్రంగా భావిస్తారు. ఈ క్రమంలో శ్రావణ ఆదివారం నాడు.. మానసాదేవిని కొలుచుకుంటే.. మనసులో ఉన్న కోరికలు నెరవేరుతాయని నమ్ముతారు. ఈ క్రమంలోనే ఆదివారం మానసాదేవి ఆలయానికి లక్షల సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. అయితే.. ఇంత మంది భక్తులకు సరైన ఏర్పాట్లు చేయలేక పోవడం ఒక సమస్య అయితే.. ఇంతలోనే.. లైన్‌లో ఉన్న భక్తులకు ఎక్కడో విద్యుత్ షాక్ తగిలి.. పలువురు భక్తులు కింద పడిపోయారన్న వార్త చెవిలో పడింది.అంతే.. ఒక్కసారిగా భక్తులు క్యూలైన్ల నుంచి బయలకు వచ్చేందుకు ప్రయత్నించారు. దీంతో తొక్కిస లాట జరిగింది. ఈ ఘటనలో ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోగా పలువురు గాయపడినట్లు గర్వాల్ కమిషనర్ వినయ్ శంకర్ పాండే వెల్లడించారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అంది స్తున్నామని.. ఆలయం వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. విద్యుత్ షాక్ కారణంగా భయభ్రాంతులకు గురైన భక్తులు ఒక్కసారిగా పరుగులు పెట్టడంతో తొక్కిసలాట జరిగిందన్నారు.అయితే.. అసలు విద్యుత్ షాక్‌కు గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నామని వినయ్ శంకర్ పాండే వివరించారు. ఇక, బీజేపీ నేతృత్వంలో కొనసాగుతున్న ప్రభుత్వం ఉండడంతో ఈ వ్యవహారం రాజకీయంగా విమర్శలకు దారితీసింది. లక్షలాది భక్తులు వచ్చినా సరైన సౌకర్యాలు కల్పించలేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శలు గుప్పించారు.

# ఆగస్టు నుంచి పండగే.. బాబు కానుకల వెల్లువ.. !



**హైదరాబాద్  పెన్ పవర్:** ఆగస్టు నెల నుంచి రాష్ట్రంలో మరిన్ని సంక్షేమ పథకాల అమలు చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. అంటే ఒక రకంగా ఇది ఏపీలో పండగ వాతావరణం తీసుకురావడం ఖాయంగా కనిపిస్తుంది. ప్రధానంగా ఆగస్టు 15 తారీకు నుంచి మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అందుబాటులోకి తెస్తున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే చంద్రబాబు అన్ని సిద్ధం చేసుకున్నట్టు ప్రభుత్వం వెల్లడించింది. ఐదు రకాల బస్సుల్లో రాష్ట్రంలో మహిళలకు ఉచితంగా సౌకర్యం కల్పిస్తామని మంత్రి అచ్చం నాయుడు కూడా ప్రకటించారు. పల్లె వెలుగు, డీలక్స్, ఎక్స్ప్రెస్ తో పాటు మరో రెండు రకాల బస్సులను కూడా మహిళల ప్రయాణానికి అనుమతించనున్నట్టు ప్రభుత్వం చెబుతోంది. దీనివల్ల మహిళల సంతృప్తిని కూటమి వైపు పెంచుకునే దిశగా అడుగులు పడుతున్నాయి. మరోవైపు రైతులు గత కొన్నాళ్లుగా ఎదురుచూస్తున్న అన్నదాత సుఖీభవ పథకాన్ని కూడా వచ్చే నెల నుంచి ప్రారంభించనున్నట్టు ప్రభుత్వం పేర్కొంది. ఇది, ఆగస్టు తొలి వారంలోనే ఉండే అవకాశం ఉందని చెబుతున్నారు. వాస్తవానికి 13 నెలలుగా అన్నదాతలు ఈ పథకం కోసం ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం ఖరీఫ్ కూడా ప్రారంభం అయిపోయింది. అప్పులు చేసి పంటలు సాగు చేస్తున్న రైతులు ప్రభుత్వం ఇచ్చే సాయం కోసం ఎదురుచూస్తున్నారు అన్నది వాస్తవం. వాస్తవానికి గత ఏడాది దీన్ని అమలు చేయాల్సి ఉంది. కానీ ప్రభుత్వం మారడం, అదేవిధంగా రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగాకపోవడం కారణంగా ఈ పథకాన్ని వాయిదా వేశారు. వచ్చే నెలలో దీన్ని అమలు చేయనున్నట్టు ప్రభుత్వం ప్రకటించడం ఆశలు రేకెత్తిస్తోంది. ఇది ఎంతవరకు సక్సెస్ అవుతుంది అనేది చూడాలి. ఇక, ఆగస్టు నెల నుంచే వితంతు పింఛన్లను పునరుద్ధరిస్తామని ప్రభుత్వం తెలిపింది. అంటే వైసిపి హయంలో కొందరికి వితంతు పింఛన్లు తీసేశారు. వాటిని తాము మళ్ళీ పునరుద్ధరిస్తామని ప్రభుత్వం చెబుతోంది. ఇది కూడా మంచి కార్యక్రమం అని చెప్పాలి. అలాగే ఆగస్టు 15 తారీకు నుంచి ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లకుండా అన్ని సేవలను ఆన్లైన్లో పొందే విధంగా వాట్సాప్ సేవలను మరింత విస్తృతం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇది కూడా ప్రజల్లో మంచి మార్కులు వేయించుకునే అవకాశం కనిపిస్తుంది. అదేవిధంగా వచ్చే నెల నుంచి ప్రజల మధ్యకు చంద్రబాబు రానున్నారు. తొలుత పట్టణాలు, తర్వాత గ్రామీణ ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని ప్రజలను కలుసుకునే అవకాశం కనిపిస్తుంది. మొత్తంగా ఆగస్టు నుంచి రాష్ట్రంలో ఒక భిన్నమైనటువంటి పరిస్థితి, భిన్నమైన వాతావరణం స్పష్టంగా కనిపించనున్నాయి. ఇది ప్రభుత్వానికి మేలు చేస్తుందని అధికార వర్గం అంచనా వేస్తోంది. మరి ఏం జరుగుతుందనేది చూడాలి.

# చేయి తెగేదాకా.. ఆస్ట్రేలియాలో మరో భారతీయ విద్యార్థిపై కత్తి దారుణం



**హైదరాబాద్  పెన్ పవర్:** ఆస్ట్రేలియాలో భారతీయ విద్యార్థులపై దాడులు మరోసారి ఆందోళనకరంగా మారాయి. ఇటీవల చోటుచేసుకున్న రెండు దారుణమైన ఘటనలు భారత్‌తో సహా అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. తాజాగా మెల్‌బోర్న్ నగరంలో భారతీయ విద్యార్థి సౌరభ్ ఆనంద్‌పై జరిగిన కత్తి దాడి, ఈ భయాందోళనను మరింత పెంచింది.

**ఘోర దాడి.. చేయి తెగిన సౌరభ్**

వివరాల్లోకి వెళితే%ß%ఆల్టోనా మెడోస్ ప్రాంతంలో నివసిస్తున్న సౌరభ్ ఆనంద్ ఇటీవల ఒక ఫార్మసీ నుంచి మందులు తీసుకొని ఇంటికి వెళ్తున్నాడు. ఫోన్‌లో మాట్లాడుతూ నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో ఐదుగురు యువకులు ఆకస్మికంగా అతడిపై దాడికి పాల్పడ్డారు. వారు అతని మెడను కోయడానికి ప్రయత్నించగా, సౌరభ్ ధైర్యంగా ప్రతిఘటించాడు. ఈ క్రమంలో కత్తి అతడి చేతిని తీవ్రంగా గాయపరిచింది. అంతేకాకుండా శరీరంపై పలు చోట్ల కత్తితో గాయాలు చేశారు. ఈ దాడిలో అతడి చేయి తెగిపోవడం గమనార్హం, ఇది దాడి తీవ్రతకు అద్దం పడుతోంది. సౌరభ్‌ను స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించగా, వైద్యులు తక్షణమే శస్త్రచికిత్స చేసి తెగిపోయిన చేయిని తిరిగి అతికించేందుకు ప్రయత్నించారు. ప్రస్తుతం అతడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై విచారణ ప్రారంభించిన పోలీసులు నిందితుల్లో నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఐదవ నిందితుడు ఇంకా పరారీలో ఉన్నట్లు సమాచారం.

**చరణ్‌ప్రీత్‌పై దాడి ఘటన మరువకముందే...**

సౌరభ్ పై దాడి జరగడానికి కొద్ది రోజుల ముందే, మరో భారతీయ విద్యార్థి చరణ్‌ప్రీత్ సింగ్‌పై కూడా మెల్‌బోర్న్‌లోనే దుండగులు దాడికి పాల్పడ్డారు. పదునైన వస్తువులతో అతనిపై దాడి చేసి, జాత్యహంకార వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటనలో చరణ్ ముఖానికి, వెనక భాగానికి తీవ్ర గాయాలయ్యాయి. అపస్మారక స్థితిలో ఉన్న అతడిని స్థానికులు ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడారు.

**ఆసియన్లు లక్ష్యంగా మారతున్నారా?**

ఇలాంటి వరుస దాడులు చూస్తుంటే, ఆసియన్లు ముఖ్యంగా భారతీయులు లక్ష్యంగా మారుతున్నారా? అన్న ప్రశ్న తలెత్తుతోంది. విద్య కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థులు తమ భద్రతకు భరోసా కోరుకుంటారు. కానీ ఇలా ప్రాణాలకు ప్రమాదం ఎదురవుతుండడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. జాత్యహంకార దాడులు ఆస్ట్రేలియా ప్రభుత్వం దృష్టికి వెళ్లాల్సిన ఆవశ్యకత ఉందని భారతీయ సమాజం బలంగా అభిప్రాయపడుతోంది.

**భారత ప్రభుత్వ స్పందన ఏంటి?**

ఇలాంటి ఘటనలపై భారత ప్రభుత్వం ఎలా స్పందిస్తుందన్నది కూడా కీలక అంశంగా మారింది. విదేశాల్లో ఉన్న భారతీయుల భద్రత కోసం తగిన చర్యలు తీసుకోవాలని, ఆస్ట్రేలియా ప్రభుత్వంతో ఈ విషయంలో తీవ్ర స్థాయిలో చర్చలు జరగాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

ఆస్ట్రేలియాలో చోటు చేసుకుంటున్న వరుస దాడులు, జాత్యహంకార వ్యవహారాలు విదేశాల్లో ఉన్న భారతీయుల భద్రతపై పెరుగుతున్న సవాళ్లను స్పష్టంగా చూపుతున్నాయి. ఈ పరిస్థితుల్లో బాధిత విద్యార్థులకు న్యాయం జరగాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికార యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని భారతీయులు కోరుకుంటున్నారు.

# ఆధ్యాత్మికం: ధర్మం అంటే ఏమిటి.. ధర్మరాజు .. యక్షుడితో చెప్పినది ఇదే..!

**ధర్మ ఏవ హతో హంతి ధర్మో రక్షతి రక్షితః**
**తస్మాత్ ధర్మం న హంతవ్యమానో ధర్మో హతోవధీత్**



**హైదరాబాద్  పెన్ పవర్:** ధర్మాన్ని హరిస్తే తిరిగి ధర్మం వారిని హరిస్తుంది. ధర్మాన్ని కాపాడితే అది వారిని కాపాడుతుంది. కనుక ధర్మాన్ని ధ్వంసం చెయ్యరాదు... అని మహాభారతం కథ మనకు తెలియచేస్తోంది. ధర్మవిరుద్ధంగా ప్రవర్తించినవారు చివరకు ఆ కారణంగా హతులవుతారు. ఇందుకు ఉదాహరణ మహాభారతం. కౌరవులు అనుక్షణం ధర్మాన్ని అతిక్రమించారు. కర్ణుడు, శకుని వారికి తోడయ్యారు. అందరూ అధర్మయుతంగానే జీవించారు. అందుకే చివరకు వారిని ధర్మమే నాశనం చేసింది. ఈ ధర్మం గురించి అరణ్య పర్వంలో ధర్మరాజు యక్షుడితో సంభాషిస్తాడు. ఒకనాడు జూదంలో ఓడిన పాండవులు.. ఒప్పందం ప్రకారం పన్నెండేళ్ల అరణ్యవాసం, ఒక సంవత్సర కాలం అజ్ఞాతవాసం చేయవలసి వచ్చింది. అలా పాండవులు అరణ్యవాసం చేస్తున్న రోజుల్లో.. ఒకరోజు పాండవులకు బాగా దాహం వేసింది. నీరు తీసుకునిరావడం కోసం.. అన్నగారైన ధర్మరాజు అనుజ్ఞ మేరకు నకులుడు దూరాన ఉన్న సరస్సు దగ్గరకు వెళ్లి, నీరు తాగబోయాడు. ఆ కొలను దగ్గర ఉన్న ఒక యక్షుడు.. 'ఈ సరస్సు నాది. దీని మీద నాకు మాత్రమే అధికారం ఉంది. నేనడిగిన ప్రశ్నలకు సమాధానం చెబితే, నువ్వు నిశ్చింతగా నీరు తాగి వెళ్లవచ్చు' అన్నాడు. నకులుడు ఆ మాటలు లెక్కచేయకుండా కొలనులోకి దిగాడు. నీరు తాగిన వెంటనే పడిపోయాడు. మిగిలిన ముగ్గురు కూడా అదే రీతిలో నీరు తాగి పడిపోయారు. ధర్మరాజు తమ్ముళ్లను వెతుకుతూ వచ్చి, తమ్ముళ్లు అపస్మారకంగా పడి ఉండటం చూశాడు. ధర్మరాజు విషయం తెలుసుకున్నాడు. అప్పుడు యక్షుడు ధర్మరాజును పలు అంశాల మీద ప్రశ్నించాడు. ధర్మరాజు అన్ని ప్రశ్నలకు తగిన సమాధానం చెప్పాడు. యక్షుడు సంతుష్టుడయ్యాడు.

'ధర్మరాజా! నీ సమాధానాలకు నేను సంతోషించాను. నీ సోదరులలో ఒకరిని బతికిస్తాను. ఎవరు కావాలో కోరుకో' అన్నాడు. అందుకు ధర్మరాజు.. 'అయ్యా! కుంతీ పుత్రులలో నేనున్నాను. మా పినతల్లి మాద్రి తనయులు ఇద్దరూ విగతజీవులయ్యారు. వారిలో నకులుని బతికించు' అన్నాడు.

తన సొంత తమ్ముళ్లను కాక సవతి తల్లి కొడుకును బతికించమని అడిగినందుకు యక్షుడు ఆశ్చర్యపోయాడు. అతడి ధర్మ నిరతి చూసి సంతోషించాడు. ఆ సందర్భంలో ధర్మరాజు ఈ శ్లోకం పలికాడు. ధర్మాన్ని హరిస్తే అది మనల్ని హరిస్తుంది. కనుక ధర్మాన్ని ఎన్నడూ విడువనని పలికాడు. అంతేకాదు.. దెబ్బతిన్న ధర్మం మనల్ని దెబ్బతీయరాదు కనుక.. తన తల్లులైన.. కుంతి, మాద్రి... ఇద్దరి బిడ్డలూ బతికి ఉండాలని తన కోరిక చెప్పాడు. అందుకు సంతోషించిన యక్షుడు అందరినీ బతికించాడు. గాంధారి గర్భం ధరించిన సమయంలో.. కుంతికి తొలి సంతానం కలిగిందనే ఈర్ష్యతో గర్భతాడనం చేసుకుంది. అందుకే ఆవిడ గర్భాన.. ఈర్ష్య, అసూయలతో నిండిన సంతానం జన్మించారు. పుట్టినది మొదలు కౌరవులు... పాండవుల పట్ల అధర్మంగా ప్రవర్తిస్తూనే వచ్చారు. వారికి కర్ణుడు తోడయ్యాడు. వారంతా కన్నుమూసేవరకు ధర్మానికి విఘాతం కలిగేలా.. అధర్మమార్గాన్నే అనుసరిస్తూ వచ్చారు. ఎంతో శక్తిసంపన్నులైన కురుపాండవులకు తాతగారే కాక ప్రథమ గురువు అయిన భీష్ముడు, అస్త్రవిద్యను నేర్పిన గురువులు ద్రోణుడు, అర్జునునితో సమానమైన పరాక్రమం గల కర్ణుడు... వంటి ఎందరో యోధులు కౌరవుల పక్షాన ఉన్నారు. అయినప్పటికీ పాండవుల మీద విజయం సాధించలేకపోయారు. వారంతా ధర్మాన్ని అతిక్రమించటం వల్లే వారిని ఆ ధర్మమే శిక్షించిందని వ్యాసుడు మనకు వివరిస్తున్నాడు. అనేక సందర్భాలలో ధర్మరాజు ధర్మం గురించి చెబుతూనే ఉంటాడు. అందుకే ధర్మానికి రాజు అయ్యాడు.

ఏది ధర్మమో తెలిసి, దానిని పాటించాడు. కనుక ధర్మం అతనిని కాపాడింది. మానవులు ఆచరించవలసిన ఇటువంటి సమస్త ధర్మాలను అందించినవారు వ్యాసమహర్షి. ఇక్కడ ధర్మం గురించి చెప్పిన వ్యాసమహర్షిని ఒక్కసారి స్మరించుకుందాం.

"వ్యాసోచ్ఛిష్టం జగత్సర్వం" అని తెలిసిందే. నేటివరకూ మనం ఏ పని చేస్తున్నా, ఏ దైవాన్ని ప్రార్థిస్తున్నా, ఏ ఆలోచన చేసినా ... అంతా వ్యాసుడు బోధించినదే. మహాభారతమంతా ధర్మాన్నే బోధించాడు వ్యాసభగవానుడు.

# యాదిలో.. మైసూరు నవాబు.. ఆయన చరిత్ర ఇదే..!



**హైదరాబాద్  పెన్ పవర్:** మైసూరు చరిత్రకారుల ప్రకారం హైదర్? అలీ మహమ్మద్ ప్రవక్త వంశానికి చెందినవాడు. హైదర్? అలీ1717లో మైసూర్?లోని బుడికోట్?లో పుట్టాడు. అతని తండ్రి పేరు ఫతే మహమ్మద్. 1749లో హైదర్ మైసూర్? సైన్యంలో తన అన్న షాబాజ్ పలుకుబడితో ఉద్యోగంలో చేరాడు. హైదర్?కు భయమంటే తెలియదు. అతని ధైర్యం మైసూర్ అమాత్యులైన నాన్?రాజ్? దృష్టిని ఆకర్షించింది. దాంతో ఆయన హైదర్?కు మొదటి ప్రమోషన్ ఇచ్చాడు. ఆ తర్వాత ఆయన మైసూర్ దళంతో నసీర్ జంగ్?కు సాయం చేయడానికి వెళ్లాడు.

అలా నసీర్ జంగ్, హైదరాబాద్? నిజాం ఖాళీ సింహాసనాన్ని ఆక్రమించుకున్నాడు. కానీ, అతడిని ఫ్రెంచ్?వాళ్లు ఓడించి, చంపేశారు. దాంతో మైసూర్ దళాలు వెనుదిరిగాయి. కానీ, హైదర్? అయోమయ పరిస్థితిలో నసీర్ జంగ్? సంపదలో కొంతభాగం దోచుకునేందుకు సాయపడి, సొంత నిధులను సమకూర్చుకున్నాడు. ఆయన 1500 అశ్విక దళం, 3000 కాల్బలాన్ని సమకూర్చుకుని దక్కన్ బ్రాహ్మణుడైన ఖండేరావును కార్యదర్శిగా నియమించుకున్నాడు. 1755లో ఆయన దిండిగల్? గవర్నర్?గా ఉద్యోగ ఉన్నతి పొందాడు. అతడు ఆ పదవిని వెంటనే పాండిచ్చేరి ఫ్రెంచి అధికారుల సాయంతో ఎంతో బలోపేతం చేశాడు. ఆ సమయంలోనే ఆయనకు ఫ్రెంచి భాష పట్ల అమితమైన ఇష్టం కలిగింది.

1757లో కొత్త నిజాం సలాబత్? జంగ్?, తన ఫ్రెంచి సలహాదారుడు ఎండి. బుస్సీతో కలిసి కప్పం వసూలు చేయడానికి మైసూర్?కు వెళ్లాడు. తన సోదరుడైన దేవరాజ్?శతృత్వం వల్ల ఆటంకం ఎదురైనప్పటికీ నాన్?రాజ్ దేవాలయాలన్నింటినీ దోచుకుని 18 లక్షలు చెల్లించి సలాబత్? జంగ్?ను కొనేశాడు. ఆ నిజాం వెళ్లగానే 3వ పీష్వా అయిన బాలాజీ బాజీరావు నేతృత్వంలో మరాఠాలు వచ్చారు. వాళ్లను లక్షల రూపాయలు, విలువైన జిల్లాలను తాకట్టుపెట్టి కొనడంతో మైసూరు ఖజానా ఖాళీ అయింది.

జీతాలు లేకపోవడంతో సిపాయిలు తిరుగుబాటు చేశారు. నాన్?రాజ్ హైదర్? అలీకి కబురు పంపాడు. అతని ఆజ్ఞతో ఖండేరావు జాగ్రత్తగా లెక్కలన్నీ తనిఖీ చేసి తిరుగుబాటుదారుల డిమాండ్లను కొంత మొత్తానికి తగ్గించి, 4 వేల మందిని తొలగించి, మిగతా వాళ్లకు, వాళ్ల నాయకులకు ఆస్తులను కొల్లగొట్టి చెల్లించాడు. సైన్యం విధేయత చూపింది. హైదర్? అలీ, పీష్వాతో సంధిని రద్దు చేశాడు.

గోపాలరావు పట్వర్ధన్? ఆధ్వర్యంలో మరాఠా దళం మళ్లీ వచ్చింది. హైదర్? అలీ పట్వర్ధన్? మీదికి వెళ్లి, తన తెలివితేటలతో అతడు తాకట్టుపెట్టిన జిల్లాలను ఆక్రమించుకోకుండా విఫలం చేశాడు. దాంతో పట్వర్ధన్ కొన్ని షరతుల మీద వెనుదిరిగాడు. హైదర్ సాహసాన్ని చూసిన రాజా చిక్కరాజ్? అతనికి కృతజ్ఞత చూపిస్తూ ఫతే హైదర్ బహదూర్? అనే బిరుదు ఇచ్చాడు. 1763లో హైదర్? అలీ బదూ్నర్?కు తన సంస్థానంలో కలుపుకున్నాడు. ఆ తర్వాత కొత్త పీష్వా మాధవరావు హైదర్? అలీ ఎత్తులకు పై ఎత్తులు వేసి ఓడించాడు. తనకు జరిగిన నష్టాన్ని పూడ్చుకోవడానికి హైదర్? అలీ తన దృష్టిని మలబారు కోస్తా మీదికి మళ్లించాడు. ఆ తర్వాత1767 నుంచి 1769 వరకు మద్రాస్?లోని ఇంగ్లిష్? వారితో, ఆర్కాబు నవాబు మొహమ్మద్ అలీతో యుద్ధం చేశాడు. బ్రిటిష్ వారి అధీనంలో ఉన్న ఒక్కొక్క జిల్లాను ఆక్రమించుకుంటూ మద్రాసుకు ఐదు మైళ్ల దూరానికి చేరుకున్నాడు. ఈ సాహసానికి తగిన ప్రతిఫలంగా మద్రాసు ప్రభుత్వం రక్షణ ఒప్పందం చేసుకుంది. ఆ వెంటనే హైదర్? అలీ మరాఠా దండయాత్రను మళ్లీ ఎదుర్కోవాల్సి వచ్చింది. ఆ తర్వాత కూడా మరెన్నో ఆటంకాలను ఎదుర్కొంటూ జయాపజయాలను విస్మరిస్తూ సాహసోపేతంగా ముందుకెళ్లాడు.

1782 జూన్? 2న హైదర్ అలీ చివరి యుద్ధం చేశాడు. అప్పటికే కొంతకాలంగా క్యాన్సర్?తో బాధపడుతున్న ఆయన డిసెంబర్ 7న చిత్తూర్ శిబిరంలో మరణించాడు. హైదర్? అలీ మైసూర్?కు ఎనలేని కీర్తి తెచ్చిపెట్టాడు. నిరక్షరాస్యుడైనా దేశ ఆర్థిక పరిస్థితిని పునరుద్ధరించాడు. వారసులకు గొప్ప ఖజానా, సమర్థవంతమైన సైన్యాన్ని ఇచ్చాడు.

# సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్ కేసులో ఏడుగురు నిందితులకు రిమాండ్

**హైదరాబాద్  పెన్ పవర్:** పెళ్లై ఏళ్లు గడుస్తున్నా పిల్లలు కలగక పోవటంతో.. డాక్టర్లను దేవుళ్లుగా భావించి తమకు సంతానం కలిగేలా చేస్తారని నమ్మకంతో వెళ్లిన దంపతులను దారుణంగా మోసం చేశారు సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్ నిర్వాహకులు. ఈ కేసును సీరియస్ గా తీసుకున్న పోలీసులు నిందితులను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. సికింద్రాబాద్ లో సంచలనం సృష్టించిన సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్ కేసులో నిందితులను రిమాండ్ కు తరలించారు. ఆదివారం (జులై 27) మారేడుపల్లిలో జడ్జి క్వాటర్స్ లో జడ్జి ఎదుట ఏడుగురు నిందితులను ప్రవేశపెట్టారు గోపాలపురం పోలీసులు. న్యాయమూర్తి నిందితులకు14 రోజులపాటు రిమాండ్ విధించారు. ఆ తర్వాత ఏడుగురిని చంచల్ గూడా జైలుకు తరలించారు.




అసలు ఏం జరిగిందంటే.. సికింద్రాబాద్ మారేడ్ పల్లికి చెందిన దంపతులకు పిల్లలు లేకపోవడంతో ఐవీఎఫ్ కోసం సికింద్రాబాద్ లోని సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్ ను ఆశ్రయించారు. అయితే, ఆమె భర్త నుంచి కాకుండా వేరే వ్యక్తి నుంచి వీర్యకణాలు సేకరించి పిండాన్ని వృద్ధి చేశారు. పుట్టిన బిడ్డకు రెండు సంవత్సరాల తర్వాత ఆరోగ్యం బాగా లేకపోవడంతో ఓ ఆస్పత్రిలో చికిత్స ఇప్పించారు. శిశువుకు క్యాన్సర్ ఉన్నట్లు వైద్య పరీక్షల్లో బయట పడింది. తమ వంశంలో ఎవరికీ క్యాన్సర్ లేదని, మళ్లీ ఒకసారి పూర్తిగా టెస్టులు చేయాలని బాధిత దంపతులు కోరగా.. డాక్టర్లు డీఎన్ఏ టెస్టు చేశారు.

బాబుకు, తండ్రి డీఎన్ఏకు సంబంధం లేదని టెస్టుల్లో తేలింది. దీంతో దిగ్భ్రాంతికి గురైన బాధిత దంపతులు.. గోపాలపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ ఆసుపత్రిలో శనివారం (జులై 26) రోజంతా సోదాలు చేశారు. పేషెంట్ల ట్రీట్మెంట్?కు సంబంధించిన ఫైల్స్ ను స్వాధీనం చేసుకున్నారు. సెంటర్? నిర్వాహకురాలు డాక్టర్ నమ్రతను అదుపులోకి తీసుకున్నారు. ఎంత మందికి వేరేవారి వీర్యంతో ఐవీఎఫ్ చేశారన్న కోణంలో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## 64 ఓవర్లు.. 6 వికెట్లు: గిల్ వీరోచిత సెంచరీ..
# డ్రా కోసం పోరాడుతున్న టీమిండియా



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్ తో జరుగుతున్న నాలుగో టెస్టులో టీమిండియా డ్రా కోసం పోరాడుతోంది. ఐదో రోజు టీమిండియా కెప్టెన్ శుభమాన్ గిల్, వాషింగ్ టన్ సుందర్ పట్టుదల చూపించడంతో డ్రా పై ఆశలు చిగురిస్తున్నాయి. గిల్ (103) వీరోచిత సెంచరీ చేయడంతో చివరి రోజు లంచ్ సమయానికి టీమిండియా నాలుగు వికెట్ల నష్టానికి 223 పరుగులు చేసింది. క్రీజ్ లో సుందర్ (20), జడేజా (0) ఉన్నారు. ప్రస్తుతం భారత జట్టు రెండో ఇన్నింగ్స్ లో మరో 88 పరుగులు వెనకబడి ఉంది. ఇంగ్లాండ్ బౌలర్లలో వోక్స్ రెండు.. స్టోక్స్, ఆర్చర్ తలో వికెట్ తీసుకున్నారు.

చివరి రెండు సెషన్ లలో ఇండియా 64 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేస్తే మ్యాచ్ డ్రా అవుతుంది. మరోవైపు ఇంగ్లాండ్ కు 6 వికెట్లు తీస్తే మ్యాచ్ తో పాటు సిరీస్ గెలుచుకుంటుంది. దీంతో ఐదో రోజు రెండో సెషన్ కీలకంగా మారనుంది. 2 వికెట్ల నష్టానికి 174 పరుగులతో చివరి రోజు బ్యాటింగ్ ప్రారంభించిన టీమిండియా తొలి అరగంట జాగ్రత్తగానే ఆడింది. నాలుగో రోజు మాదిరి ఐదో రోజు కూడా గిల్, రాహుల్ డిఫెన్స్ కే పరిమితమయ్యారు. ఈ క్రమంలో కవర్స్ లో గిల్ క్యాచ్ మిస్ అవ్వడం మనకు కలిసొచ్చింది. 70 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేసిన ఈ జోడీని ఎట్టకేలకు ఇంగ్లాండ్ కెప్టెన్ స్టోక్స్ విడగొట్టాడు. రాహుల్ 90 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద స్టోక్స్ వేసిన ఒక ఇన్ స్వింగ్ డెలివరీ అనూహ్యంగా లోపలికి దూసుకొచ్చింది. దీంతో రాహుల్ ఎల్బీడబ్ల్యూ రూపంలో వెనుదిరగడంతో టీమిండియా మూడో వికెట్ కోల్పోయింది. ఐదో స్థానంలో బ్యాటింగ్ కు వచ్చిన సుందర్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. గిల్ తో పాటు పూర్తిగా డిఫెన్స్ కే పరిమితమయ్యాడు. ఈ క్రమంలో గిల్ 228 బంతుల్లో తన సెంచరీ మార్క్ అందుకున్నాడు. గిల్ కు ఈ సిరీస్ లో ఇది నాలుగో సెంచరీ కావడం విశేషం. ఓవరాల్ గా టెస్ట్ క్రికెట్ లో 9 వ సెంచరీ.

లంచ్ కు ముందు జోఫ్రా టీమిండియాకు దిమ్మ తిరిగే షాక్ ఇచ్చాడు.

సెంచరీ చేసిన గిల్ ను ఔట్ చేసి ఇంగ్లాండ్ శిబిరంలో ఆనందాన్ని నింపాడు. అంతకముందు తొలి ఇన్నింగ్స్ లో ఇండియా 358 పరుగులు చేస్తే.. ఇంగ్లాండ్ 669 పరుగులకు ఆలౌటైంది.

# ఆసియా కప్ 2025.. ఇండియా- పాకిస్థాన్ మధ్య మూడు మ్యాచ్‌లు






**హైదరాబాద్ పెన్ పవర్:** ఆసియా కప్ కు రంగం సిద్ధమైంది. ఈ మెగా టోర్నీ షెడ్యూల్ ఆసియా క్రికెట్ కౌన్సిల్ చైర్మన్ మోసిన్ నఖ్వీ శనివారం (జులై 26) ప్రకటించారు. ఈ ఏడాది ఆసియా కప్ యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9 నుంచి 28వ తేదీ వరకు జరగనుంది. ఈ టోర్నీ ఆడుతుంది 8 దేశాలైనా అందరి చూపు ఇండియా, పాకిస్థాన్ జట్ల మధ్య జరిగే మ్యాచ్ మీద ఉంది. ఏప్రిల్‌లో పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తలెత్తిన తర్వాత తొలిసారి ఇండో%-%పాక్ గ్రౌండ్‌లో ఢీకొట్టనున్నాయి. రెండు జట్లు ఒకే గ్రూప్ లో ఉంచడంతో కనీసం ఇరు జట్ల మధ్య ఒక మ్యాచ్ చూడొచ్చు. మొత్తం ఎనిమిది జట్లు పోటీలో ఉండగా.. గ్రూప్%-%ఎలో ఇండియా, పాకిస్తాన్, యూఏఈ, ఒమన్.. గ్రూప్%-%బిలో శ్రీలంక, అఫ్గానిస్తాన్, బంగ్లాదేశ్, హాంకాంగ్ బరిలో నిలిచాయి. దుబాయ్, అబుదాబి వేదికలుగా ఓవరాల్‌గా 19 మ్యాచ్‌లు జరుగుతాయి. టీమిండియా సెప్టెంబర్ 10న యూఈఏతో, 14న పాకిస్తాన్‌తో, 19న ఒమన్‌తో పోటీపడనుంది. గ్రూప్ ఏ లో ఇండియా, పాకిస్థాన్ సూపర్-4 కు అర్హత సాధించడం ఖాయంగా కనిపిస్తుంది. ఇదే గ్రూప్ లో బలహీనమైన ఒమాన్, యూఏఈ కూడా ఉండడంతో రెండు జట్లు సూపర్-4కు చేరే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. సూపర్-4 లో బాగా ఆడి ఇండియా, పాకిస్థాన్ టాప్-2 లో ఉంటే ఫైనల్లో దాయాదుల మధ్య మరోసారి పోరు చూడవచ్చు. దీంతో మొత్తం మూడు సార్లు ఇండియా, పాకిస్థాన్ మ్యాచ్ చూసే అవకాశం అభిమానులకి కలగనుంది. తటస్థ వేదికైన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లో టోర్నీ మ్యాచ్ లన్నీ జరుగుతాయి. ఆసియా కప్‌కు ఆతిథ్య హక్కులు ఇండియాకే లభించినా.. ఇండో - పాక్ మ్యాచ్‌లు తటస్థ వేదికపై జరిగేలా బీసీసీఐ, పాక్ క్రికెట్ బోర్డు మధ్య కుదిరిన ఒప్పందంలో భాగంగా టోర్నీని యూఏఈలో నిర్వహిస్తున్నారు. 2023లో జరిగిన గత ఎడిషన్‌లో రోహిత్ శర్మ కెప్టెన్సీలో టైటిల్ నెగ్గిన ఇండియా డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగనుంది.

# పాక్ సెమీస్‌కు వచ్చినా ఆడేది లేదు.. తేల్చి చెప్పిన టీమిండియా ఓపెనర్





**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్ వేదికగా ప్రస్తుతం వరల్డ్ చాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ లీగ్ జరుగుతోంది. మాజీ స్టార్ క్రికెటర్లు ఈ లీగ్ లో ఆడుతూ అభిమానులకు వినోదాన్ని పంచుతున్నారు. ఈ లీగ్ లో ఇండియా, పాకిస్థాన్ జట్ల మధ్య మ్యాచ్ చూడాలని ఫ్యాన్స్ ఆసక్తిగా ఉన్నారు. ఇండియా, పాకిస్థాన్ జట్లు ఐసీసీ టోర్నీల్లో మాత్రమే తలబడుతున్నాయి. అయితే డబ్ల్యూసీఎల్ చూసి ఎంజాయ్ చేద్దామనుకున్న ఫ్యాన్స్ కు నిరాశ తప్పేలా కనిపించడం లేదు. దాయాధి జట్లు వరల్డ్ చాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ (డబ్ల్యూసీఎల్) టోర్నమెంట్‌లో ఇప్పటికే జరగాల్సిన మ్యాచ్ లీగ్ మ్యాచ్ రద్దయిన సంగతి తెలిసిందే. లీగ్ మ్యాచ్ కావడంతో ఇండియా, పాక్ మ్యాచ్ రద్దు చేయవచ్చు. అయితే ఈ రెండు జట్లు ఫైనల్ కు వస్తే ఆడతాయా అనే ప్రశ్నకు టీమిండియా ఓపెనర్ శిఖర్ ధావన్ తన అభిప్రాయాన్ని నిర్మొహమాటంగా చెప్పాడు. పాక్ ఫైనల్ కు వస్తే వారితో మ్యాచ్ ఆడడానికి నేను సిద్ధంగా లేను అని ధావన్ చెప్పాడు. శనివారం (జులై 26) డబ్ల్యూసీఎల్ మ్యాచ్ తర్వాత సెమీఫైనల్లో భారతదేశం, పాకిస్తాన్ తలపడే అవకాశం ఉంది. ఒకవేళ పాక్ సెమీస్ కు వస్తే మీ వైఖరి మార్చుకుంటారు అని ధావన్ ను విలేకరి ప్రశ్నించాడు. ఈ ప్రశ్నపై ధావన్ చిరాకు పడుతూ కనిపించాడు. కోపంగా ధావన్ స్పందిస్తూ ఈ విధంగా చెప్పుకొచ్చాడు.. “మీరు ఈ ప్రశ్నను తప్పు సమయంలో, తప్పు ప్రదేశంలో అడుగుతున్నారు. ఇక్కడ మీరు ఈ ప్రశ్న అడగకూడదు. నేను ఇంతకు ముందు ఆడలేదు కాబట్టి ఇప్పుడు కూడా ఆడను”. అని ధావన్ విలేకరితో అన్నాడు. ధావన్ సమాధానం వీడియో సోషల్ మీడియాలో కొద్దిసేపటికే వైరల్ అయింది. పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా శిఖర్ ధవన్ సహా పలువురు ఇండియా వెటరన్ ప్లేయర్లు గత వారం పాకిస్థాన్ తో మ్యాచ్ ఆడేందుకు నిరాకరించిన సంగతి తెలిసిందే. మొత్తానికి పాక్, భారత్ జట్లు నాకౌట్ కు వస్తే ఆడతాయో లేదో చూడాలి.

# బికినీ కంటే ఘాటుగా దివి స్టన్నింగ్ లుక్!

టాలీవుడ్‌లో గ్లామర్‌తో పాటు అటిట్యూడ్‌కి కూడా ఓ రేంజ్ క్రేజ్ తెచ్చుకున్న యంగ్ బ్యూటీ దివి వాద్య. బిగ్‌బాస్ షోతో పాపులర్ అయిన ఈ గ్లామరస్ బ్యూటీ ఆ తర్వాత సినిమాలు, ఫ్యాషన్ షోస్, వెబ్ కంటెంట్‌తో మంచి హైప్ తెచ్చుకుంది. ముఖ్యంగా సోషల్ మీడియాలో దివి చేసే ఫోటోషూట్లు తరచూ వైరల్ అవుతూ ఉంటాయి. తాజాగా బాలి ట్రిప్‌లో ఆమె వేసుకున్న గ్రీన్ డ్రెస్‌లో ఆమె పెట్టిన ఫోటోలు ఇప్పుడు ఇంటర్నెట్‌లో హీటెక్కిస్తున్నాయి. గ్రీన్ మల్టీషేడెడ్ డిజైనర్ అవుట్‌ఫిట్‌లో దివి చేసిన ఈ ఫోటోషూట్ గ్లామర్, నేచురల్ వాతావరణం కలబోతగా ఆకట్టుకుంటోంది. ఫీల్డ్ బ్యాక్‌డ్రాప్ మధ్యలో ఆ డ్రెస్‌లో ఆమె చలాకీగా ఇచ్చిన పోజులు అందాన్ని ఓ కొత్త కోణంలో చూపిస్తున్నాయి. తళతళలాడే స్కిన్ టోన్, లాంగ్ హెయిర్, సింపుల్ మేకప్‌తో దివి ఇచ్చిన అటిట్యూడ్ కూడా ఈ లుక్స్‌కు హైలైట్ అయ్యింది. ఈ గ్లామరస్ లుక్ బికినీకి ఏమాత్రం తీసిపోనిది అని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

దివి కెరీర్ విషయానికి వస్తే, మోడలింగ్ ద్వారా తన ప్రయాణాన్ని ప్రారంభించిన ఈ బ్యూటీ, బిగ్‌బాస్ షో ద్వారా మాస్ ఆడియెన్స్‌కి పరిచయమైంది. ఆ తర్వాత ‘ఎటిఎం’, ‘రుద్రంగి’ వంటి సినిమాల్లో సపోర్టింగ్ రోల్స్ చేసింది. అయితే ఆమె అందానికి టాలీవుడ్‌లో ఇంకా అంతగా క్లిక్కయ్యే రోల్స్ రాలేదనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. కానీ సోషల్ మీడియాలో మాత్రం ఆమె క్రేజ్ రెట్టింపైపోతోంది.

ఈ మధ్యకాలంలో దివి ఓటీటీ ప్లాట్‌ఫార్మ్‌లపై కూడ కొన్ని వెబ్ షోస్, షార్ట్ ఫిలిమ్స్‌లో నటిస్తోంది. ట్రెడిషనల్ నుండి ట్రెండీ ఫ్యాషన్ వరకూ ఆమె ఫోటోషూట్లు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. గ్లామర్‌తో పాటు క్యారెక్టర్ నెరేటివ్ ఉన్న పాత్రలపై దివి ఆసక్తిగా ఉంది. తనను నటిగా నిరూపించుకోవాలన్న ఆతృత ఆమె పనితనంలో స్పష్టంగా కనిపిస్తోంది.



‘దమ్ దమ్’ మ్యూజిక్ వీడియో నుండి జాక్వెలిన్ ఫెర్నాండెజ్ యొక్క ఇష్టమైన క్షణం



సర్దార్ 2 కుమారుడు రోష్ని వాలియా ట్రెండీ ఫ్యాషన్ ఎంపికలతో ఆకట్టుకున్నారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com